www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 గురువారం

# వెలుతురు

రంగారెడ్డి। 29, ఫిబ్రవరి 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 281, పేజీలు: 12, వెల: రూ.5/-

## ఈడీ ముందు హాజరు కావాల్సిందే..

- ఈడీ సమన్లకు వ్యక్తులు తప్పనిసరిగా హాజరుకావాలి
- సుప్రీం కీలక ఆదేశాలు జారీ




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(వెలుతురు):** మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సమన్లు పొందిన వ్యక్తులు కొనసాగుతున్న దర్యాప్తుకు సహకరించడానికి ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు హాజరుకావాల్సిందేనని సుప్రీం కోర్టు మంగళవారం పేర్కొంది. తమిళనాడు ప్రభుత్వం రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలపై ఆరోపణలను ఎదుర్కొంటున్న కలెక్టర్లను ఈడీ నుంచి కాపాడటానికి చేసిన ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

మిగతా.. 2లో

## రెబల్ సభ్యుల తిరుగుబాటు

- హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం
- సీఎం పదవికి రాజీనామా చేసిన సుఖ్వీందర్ సుఖూ




**హిమాచల్ ప్రదేశ్, ఫిబ్రవరి 28 (వెలుతురు):** హిమాచల్ ప్రదేశ్ లో రాజకీయ సంక్షోభం నెలకొంది. సీఎం సుఖ్వీందర్ సుఖూ తన పదవికి రాజీనామా చేశారని వార్తలు వస్తున్నాయి. అటు ఈ పరిణామాలను అనుకూలంగా మార్చుకునేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. ప్రభుత్వాన్ని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం చర్యలు చేపట్టింది. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంలో రాజ్యసభ ఎన్నికలు చిచ్చుపెట్టాయి. ఈ పరిణామాలు సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు రాజీనామాకు దారితీశాయి. కొందరు ఎమ్మెల్యేలు తిరుబాటుతో కాంగ్రెస్ సర్కార్ సంక్షోభంలో పడింది.

మిగతా.. 2లో

## బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు..!

- బీజేపీలో చేరనున్న ఇద్దరు ఎంపీలు





**హైదరాబాద్,ఫిబ్రవరి28(వెలుతురు):** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరగా తాజాగా ఇద్దరు ఎంపీలు బీజేపీలో చేరడానికి రెడీ అయ్యారు. నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ కాషాయ కండువా కప్పుకోనున్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ గత కొద్ది రోజులుగా పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. పార్టీ కార్యకలాపాలకు దూరంగా

మిగతా.. 2లో



## ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన

- శాస్త్రవేత్తలను డీఎంకె గౌరవించడం లేదని ఆగ్రహం

**చెన్నై,ఫిబ్రవరి28 (వెలుతురు):** తమిళనాడులోని తూత్కుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో ఇస్రో లాంచ్ ప్యాడ్ కు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారంనాడు శంకుస్థాపన చేశారు. అయితే, అనూహ్యంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం కోసం డీఎంకే ప్రభుత్వం ఇచ్చిన 'ఇస్రో' యాడ్ తీవ్ర దుమారం రేపింది. ప్రధాని మోదీ సహా, బీజేపీ నేతలు డీఎంకేను తప్పుపట్టగా, తూత్తుకుడి ఎంపీ కనిమొళి సొంత పార్టీని సమర్థించారు.

ఇస్రో సెకెండ్ ల్యాంచ్ ప్యాడ్ శంకుస్థాపన సందర్భంగా తమిళనాడు పశుసంవర్ధక శాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ స్థానిక పత్రికలకు ప్రకటన ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి మోదీ, తమిళనాడు సీఎం స్టాలిన్, ఇతర డీఎంకే నేతలతో పాటు చైనా జాతీయ జెండాతో ఉన్న రాకెట్ కనిపించడంతో దుమారం రేగింది. దీనిపై బీజేపీ చీఫ్ అన్నామలై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే నిబద్ధత, దేశ సౌరభౌమత్యం విస్మరణను ఇది తలపిస్తోందని, గత తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు డీఎంకే ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం అధికార డీఎంకేపై నిప్పులు చెరిగారు. డీఎంకే పనిచేయకపోవడమే కాకుండా తప్పుడు క్రెడిట్ ఆపాదించుకుంటోందని, కేంద్రం పథకాలపై వాళ్ల స్టిక్కర్లు అంటించు కున్నారని, ఇస్రో లాంచ్‌ప్యాడ్‌పై

మిగతా.. 2లో

- సీబీఐ లేదా అదే స్థాయి సంస్థతో దర్యాప్తు
- సమగ్ర విచారణకు సీఎం రేవంత్ నిర్ణయం
- హెచ్ఎండీఏ పరిధిలో విచారణ జరిపి
- పూర్తి వివరాలివ్వాలని అధికారులకు ఆదేశం
- నివేదిక అందిన అనంతరం క్యాబినెట్‌లో
- చర్చించి దర్యాప్తు సంస్థకు అప్పగిస్తాం
- ఏవైనా ఫైళ్లు మాయమైతే సంబంధిత
- ఉద్యోగులపై కేసులు నమోదు చేయండి
- హెచ్ఎండీఏ స్థలాల పరిరక్షణకు
- ప్రత్యేక అధికారులను నియమించాలి
- హుస్సేన్‌సాగర్ చుట్టూ దుబాయ్ తరహా
- పర్యాటక ఏర్పాట్లు చేయాలి
- హెచ్ఎండీఏ అధికారులతో సమీక్షలో సీఎం





# ఓఆర్ఆర్ టెండర్లపై విచారణ


**హైదరాబాద్, ఫిబ్రవరి 28(వెలుతురు):** ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్) టోల్‌టెండర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ టెండర్లలో అవకతవకలు జరిగాయంటూ మొదటినుంచీ ఆరోపిస్తున్న సీఎం.. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని నిర్ణయించారు. సీబీఐ లేదా ఆ స్థాయి దర్యాప్తు సంస్థకు విచారణ బాధ్యతలు అప్పగించనున్నట్లు ప్రకటించారు.

బుధవారం సచివాలయంలో హెచ్ఎండీఏ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. ఈ సందర్భంగా ఓఆర్ఆర్‌పై టోల్ టెండర్ల అంశాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయానికి గండిపడేలా తక్కువ ధరకే టోల్ టెండర్లు కట్టబెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస ధర నిర్ణయించకుండా టెండర్లు ఎలా పిలిచారని హెచ్ఎండీఏ అధికారులను ప్రశ్నించారు. ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉంది? ఏయే స్థలాలు ఉన్నాయి? ఎవరెవరు బాధ్యులు? అనే విషయాలపై అన్ని కోణాల్లో తొలుత హెచ్ఎండీఏ పరిధిలో విచారణ జరపాలని ఆదేశించారు. టెండర్లలో అవకతవకలు, అనుసరించిన విధానాలు, ఫైళ్లు కదిలిన తీరుపై పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలిని ఆదేశించారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఏవైనా ఫైళు మిస్సయినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు, బాధ్యులైన ఉద్యోగులపై కేసులు నమోదు చేయాలన్నారు. హెచ్ఎండీఏ నుంచి పూర్తి నివేదిక అందిన తరువాత క్యాబినెట్‌లో చర్చించి సీబీఐ లేదా అదే స్థాయి దర్యాప్తు సంస్థకు అప్పగిస్తామని చెప్పారు. అంతకుముందు సీఎం అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానమిస్తూ.. టెండర్లకు ముందు ఓఆర్ఆర్‌పై టోల్ వసూళ్ల ద్వారా ఏడాదికి రూ.600 కోట్ల ఆదాయం వచ్చేదని తెలిపారు. దీంతో 30 ఏళ్లకు రూ.18 వేల కోట్ల ఆదాయం వచ్చేదని, అలాంటిది రూ.7380 కోట్లకే ఎలా అప్పగించారని అధికారులను సీఎం రేవంత్ ప్రశ్నించారు. హెచ్ఎండీఏ అనుసరించిన టెండరు విధానంతోనే ప్రభుత్వం రూ.15 వేల కోట్లకు పైగా నష్టపోయిందని సమావేశంలో ప్రాథమిక అంచనాకు వచ్చారు. హెచ్ఎండీఏ రెండు కంపెనీలతో డీపీఆర్ తయారు చేయించడం, ప్రభుత్వ ఆదాయానికి నష్టం తెచ్చే డీపీఆర్‌ను ఎంచుకోవాల్సిన అవసరం ఎందుకొచ్చిందనే దానిపైనా చర్చ జరిగింది. ఈ వ్యవహారంపై పలు అనుమానాలు ఉన్నందునే సమగ్రంగా విచారణ చేయిస్తే అన్ని నిజాలు బయటకు వస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. టెండరు దక్కించుకున్న సంస్థ.. ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాన్ని చూపించి 49 శాతం వాటాను విదేశీ కంపెనీలకు

మిగతా.. 2లో

## మేడిగడ్డకు కెసిఆర్ కూడా వెళ్లాలి

- కుంగిన తీరుపై ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచన



**హైదరాబాద్,ఫిబ్రవరి28(వెలుతురు):** భారాస నేతల మేడిగడ్డ బ్యారేజీ పర్యటనను స్వాగతిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఇంత భారీగా అవినీతి చేసి కూడా మేడిగడ్డకు వెళ్తామంటున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ జలసౌధలో ఆయన మాట్లాడారు. 'భారాస నేతల మేడిగడ్డ పర్యటనకు సహకరించాలని అధికారులను ఆదేశించాం. వారి తీరు 'ఉల్టా చోర్..' సామెతను గుర్తు చేస్తోంది. భారాస మేడిగడ్డ పర్యటనకు కేసీఆర్ సైతం వెళ్లాలి. కుంగిన ఆనకట్ట సాక్షిగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టవద్దని నిపుణుల కమిటీ సూచించింది. కాళేశ్వరం రూపంలో రాష్ట్రంపై మోయలేని భారం మోపారు. స్వతంత్ర భారతంలో ఇంత భారీ అవినీతి గతంలో ఎన్నడూ జరగలేదు. ప్రాజెక్టుల విషయంలో భారాస సర్కారు అవినీతిని కాగ్ ఎండగట్టింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా వివరించింది' అని చెప్పారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం చేసిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

మిగతా.. 2లో



## త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి28(వెలుతురు):** పదవులు, అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులే చరిత్రలో నిలిచిపోతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను క్రమంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏది ఏమైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలతోపాటు ఇతర హామీలను కూడా నెరవేరుస్తామన్నారు. అలాగే త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ధరణిలో సవరణలు చేసి ఎలాంటి సమస్యలు లేకుండా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఖమ్మంలోని పాలేరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్తో కలిసి లబ్దిదారులకు కల్యాణలక్ష్మి/ షాదీముబారక్ చెక్కులను తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఆ తర్వాత మహమ్మదాపురంలో రూ.5 కోట్లతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, వెంకటగిరిలో రూ.2.65 కోట్లతో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన ఆరు హామీల్లో ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. మరో రెండు హామీలు (ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్) కూడా అమల్లోకి తెచ్చారు. ప్రభుత్వం ఎంత కష్టమైనా హామీని నెరవేరుస్తుంది. ప్రజా పాలన కార్యక్రమంలో

మిగతా.. 2లో

## 200 దాటితే మొత్తం బిల్లు కట్టాల్సిందే!

- ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా అంతే..
- 200 యూనిట్లలోపు వినియోగం ఉంటేనే ఫ్రీ
- బకాయిలు చెల్లించకున్నా ఉచిత కరెంట్
- సమగ్ర మార్గదర్శకాలు ఇవ్వాలంటున్న అధికారులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 28(వెలుతురు):** గృహజ్యోతి ఉచిత విద్యుత్తు పథకం కేవలం 200 యూనిట్లలోపు వినియోగానికే ఉంటుందని, ఆపైన ఒక్క యూనిట్ వాడకం పెరిగినా.. మొత్తానికి బిల్లు చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. అంటే.. ఎవరైనా లబ్ధిదారుడు ఒక్క యూనిట్‌ను అదనంగా వాడినా.. 201 యూనిట్లకూ డబ్బు చెల్లించాలి. అంతేకాదు..

మిగతా.. 2లో

## తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- ఆదిలాబాద్‌లో ప్రమాదానికి గురైన విద్యార్థి
- నిముషం ఆలస్యం నిబంధనతో కొందరికి నిరాకరణ



**హైదరాబాద్,ఫిబ్రవరి28 (వెలుతురు):** తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. అయితే ఆదిలాబాద్ జిల్లాలో బైక్‌పై వస్తున్న విద్యార్థి బస్సును ఢీకొని గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించడంతో పరీక్ష రాయలేకపోయాడు. బుధవారం నుంచి మొదలైన పరీక్షలు

మిగతా.. 2లో

## రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ హవా..

- క్రాస్ ఓటింగ్‌తో ఖంగుతిన్న ప్రతిపక్షాలు
- 10 స్థానాలను కైవసం చేసుకున్న బీజేపీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(వెలుతురు):** దేశవ్యాప్తంగా 15 స్థానాలకు మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ 10 స్థానాలను కైవసం చేసుకుంది. మిగిలిన ఐదింటిలో కాంగ్రెస్‌కు 3, సమాజ్ వాదిపార్టీకి 2 స్థానాలు లభించాయి. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు

మిగతా.. 2లో

## బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు..!

(మొదటి పేజీ తరువాయి)

ఉంటున్న ఆయన తాజాగా కాషాయ కండువా కప్పుకోనున్నట్లు ప్రకటించారు. గురువారం బీజేపలో చేరనున్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ బీ ఫామ్ పై పోటీ చేసిన పోతుగంటి రాములు.. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిపై 1,89,748 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అటు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కూడా పార్టీ అధిష్టానంపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయన బీజేపీ గూటికి చేరనున్నట్లు సమాచారం. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన బీబీ పాటిల్ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావుపై 6,229 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

## రెబల్ సభ్యుల తిరుగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి విక్రమాదిత్య సింగ్ రాజీమానాతో ఈ సంక్షోభం మరింత ముదిరింది. దీంతో ముఖ్యమంత్రి పదవికి సుఖ్వీందర్ సింగ్ రాజీనామా చేశారని తెలుస్తోంది. రాజీనామా లేఖను కాంగ్రెస్ అధిష్టానానికి పంపారని వార్తలు వచ్చాయి. హిమాచల్ ప్రదేశ్ లో మంగళవారం రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. అయితే ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ చేయడంతో వివాదం రేగింది. రెబల్ సభ్యులు సుఖ్వీందర్ సింగ్ సర్కార్ పై తిరుగుబాటుకు దిగారు. దీంతో ఆయన పదవికి గండం ఏర్పడింది.ఎమ్మెల్యేలను సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు పట్టించుకోవడంలేదని రాజీనామా చేసిన మంత్రి విక్రమాదిత్య సింగ్ ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో తాను అవమానాలు పడ్డానని విమర్శించారు. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ వేసిన ఎమ్మెల్యేలు పార్టీ అధిష్టానానికి అందుబాటులో లేరు. సీఎం రాజీనామా చేయాలని అంతకుముందు పట్టుబట్టారు. ఇదే డిమాండ్ తో కాంగ్రెస్ అధిష్టానానికి తమ వైఖరిని స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానమే సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రిని మారిస్తే అధిష్టానంతో చర్చలు జరిపేందుకు సిద్ధమని అల్టిమేటం జారీ చేశారు. మరోవైపు తాజా పరిణామాలను అనుకూలంగా మార్చుకునేందుకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుపై అవిశ్వాసం తీర్మానం పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యేలు గవర్నర్ వద్దకు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పడగొట్టడానికి కమలనాథులు ఈ విధంగా వ్యూహాలు రచిస్తున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం రంగంలోకి దిగింది. పార్టీలో సంక్షోభాన్ని చక్కదిద్దేందుకు కీలక నేతలు ఆ రాష్ట్రానికి వెళ్లారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ కూడా హిమాచల్ ప్రదేశ్ లోనే ఉన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై ఎప్పటికపప్పుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరా తీస్తున్నారు. రెబల్ ఎమ్మెల్యేలను దారికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

చైనా స్టిక్కర్ అంటించి క్రెడిట్ వారికి ఆపాదిస్తున్నారని విమర్శించారు. అంతరిక్ష రంగంలో భారతదేశ ప్రగతిని అంగీకరించేందుకు వాళ్లు (డీఎంకే) సిద్ధంగా లేదన్నారు. అంతరిక్ష రంగంలో భారత విజయాలను ప్రపంచానికి చాటేందుకు ఇష్టపడటం లేదని, మన శాస్త్రవేత్తలను, మన అంతరిక్ష కేంద్రాన్ని కూడా విమర్శిస్తున్నారని తప్పుపట్టారు. వాళ్లు చేసిన తప్పిదాలకు శిక్ష విధించే సరైన సమయం ఇదేనని అన్నారు. చైనా రాకెట్ యాడ్‌పై మోదీ వ్యాఖ్యలను డీఎంకే ఎంపీ కె.కనిమొళి తిప్పికొట్టారు. యాడ్ ఫోటోలో ఆర్ట్ వర్క్ చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలిదని అన్నారు. చైనాను శత్రుదేశంగా భారత్ ప్రకటించినట్లు తాను అనుకోవడం లేదని చెప్పారు. 'మన ప్రధాని చైనా ప్రధానిని ఆహ్వానించాను. కలిసి మహాబలిపురం వెళ్లారు. నిజాన్ని ఒప్పుకోవడానికి మీరు (ప్రధాని) సిద్ధంగా లేనందునే సమస్యను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మీరు చేస్తున్నారు' అని కనిమొళి వ్యాఖ్యానించారు.

## 200 దాటితే మొత్తం బిల్లు కట్టాల్సిందే!

(మొదటి పేజీ తరువాయి)

200 యూనిట్లు దాటితే టారిఫ్ మారిపోయి, బిల్లు మొత్తం తడిసి మోపెడవుతుంది. ఆధార్ అనుసంధానం జరిగిన తెల్లరేషన్/ఆహార భద్రత కార్డులున్న వారంతా ఈ నెల విద్యుత్తు వాడకానికి సంబంధించి జీరో బిల్లు(మార్చి 2 నుంచి జారీ చేస్తారు) పరిధిలోకి వస్తారు. ఒకవేళ ఎవరైనా వినియోగదారుడు ఈ నెల 200లోపు విద్యుత్తు వాడి, జీరో బిల్లు తీసుకున్నా.. వచ్చేనెల ఎక్కువ కరెంటు వాడితే.. బిల్లు చెల్లించాల్సిందే. ఆ పైనెల మళ్లీ 200లోపు యూనిట్ల వినియోగం నమోదైతే.. జీరో బిల్లు జారీ అవుతుంది. ఉత్తర డిస్కమ్(టీఎసఎన్‌పీడీసీఎల్) కీలక అధికారి ఒకరు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఈ పథకం అమలుకు సంబంధించి సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిస్కమ్‌లు కోరుతున్నట్లు వివరించారు. బిల్లుల జారీకి ఒక్క రోజే మిగిలి ఉండడంతో.. మార్గదర్శకాలపై అధికారుల్లోనూ ఉత్కంఠ నెలకొంటోంది. ఈ నేపథ్యంలో బిల్లుల జారీలో కాస్త ఆలస్యం జరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్రంలో ఇప్పటికే ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్తు అమల్లో ఉంది. ఈ పథకంలో వినియోగదారులు ఒక్క యూనిట్ దాటి 102 యూనిట్లను వాడినా.. మొత్తం బిల్లు కట్టాలి. ఇదే పథకం మాదిరిగానే గృహజ్యోతిని కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీ పథకంలో ఉన్నవారు కూడా ఇకపై గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును వాడుకోవచ్చు. అయితే.. రజకులకు ఇస్త్రీ/లాండ్రీ షాపులు లేదా దోభీఘాట్‌లకు, క్షురకులకు హెయిర్ సెలూన్లకు 250 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్తు పథకం అమల్లో ఉంది. వీరు ఒకవేళ 400 యూనిట్లను వాడితే.. మొత్తానికి బిల్లు అనే నిబంధన ఉండదు. 250 యూనిట్లను ఉచితంగా ఇవ్వగా.. మిగతా 150 యూనిట్లకు మాత్రమే బిల్లు చెల్లించాలి. అయితే.. గృహజ్యోతి ఈ కోవలోకి రాదని అధికారులు చెబుతున్నారు.

**బకాయిలు ఉన్నా.. గృహజ్యోతి**

బకాయిలకు, గృహజ్యోతికి ముడిపెట్టడం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే.. తొలుత బకాయిలను చెల్లించాలని వినియోగదారులను కోరనున్నట్లు వివరించారు. తొలుత బకాయిలు చెల్లిస్తేనే ఉచిత విద్యుత్తు అందించాలనే ప్రతిపాదనను డిస్కమ్‌లు పెట్టినా.. ప్రతికూల స్పందనలు రావడంతో వెనక్కి తగ్గాయి.

**ఒక్క యూనిట్ దాటినా టారిఫ్ మారుతుంది**

200కు ఒక్క యూనిట్ పెరిగినా.. వినియోగదారుల టారిఫ్ మారుతుంది. అంటే.. 200 యూనిట్లలోపు యూనిట్‌కు రూ.4.80గా ఉండే టారిఫ్ ఒక్కసారిగా పెరిగిపోతుంది. వేర్వేరు కేటగిరీల టారిఫ్ ఈ కింది విధంగా ఉంది..

## తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 19 వరకు జరగనున్నాయి. ఉదయమే పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్షలకు హాజరయ్యారు. వీరి కోసం ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేశారు. నిమిషం ఆలస్యం అయినా ఎగ్జామ్ హాల్‌లోకి అధికారులు అనుమతించ లేదు. నిమిషం నిబంధన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది విద్యార్థులు ఎగ్జామ్ సెంటర్ నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. కుత్బుల్లాపూర్ గాంధీ నగర్‌లోని కేమ్ బ్రిడ్జ్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు నాలుగు నిమిషాలు ఆలస్యంగా రావడంతో, కళాశాల యాజమాన్యం పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించలేదు. సిద్ది పేట జిల్లా సిద్దిపేట ప్రభుత్వ బాలుర కళాశాలకు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలకు ఇద్దరు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో అధికారులు అనుమతించకపోవడంతో వెనుదిరి వెళ్లారు విద్యా ర్థులు. బైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో ఎగ్జా మ్‌కు అధికారులు అనుమతించకపోవడంతో వెళ్లిపోయారు విద్యార్థులు. మొదటి, రెండో సంవత్సరాలకు కలిపి 9,80,978 మంది పరీక్ష రాయనున్నారు. మొదటి సంవత్సరంలో 4,78,718, రెండో సంవత్సరంలో 5,02,260 మంది హాజరు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,521 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించ బోమని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా కాపీ కొట్టినా.. ఒక వ్యక్తికి బదులు మరో వ్యక్తి పరీక్ష రాసినా క్రిమినల్ కేసు నమోదు చేయనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. విద్యార్థులు ఆయా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షలకు వెళు_న్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ మండలం వడూర్ గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ (17) ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. పరీక్ష రాసేందుకు బుధవారం ఉదయం బైక్‌పై ఇచ్చోడకు బయల్దేరాడు. మార్గమధ్యంలో హైవేపై బస్సు నిలిపి ఉండటంతో వెనుక నుంచి బైక్ ఢీకొట్టింది. దీంతో విద్యార్థి తలకు బలమైన గాయమైంది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో ఇచ్చోడ పీహెచ్‌సీనిక తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

# ఈడీ ముందు హాజరు కావాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సస్పెండ్ చేసిన సుప్రీంకోర్టు.. "సమన్‌లను గౌరవించడం, ప్రతిస్పందించడం అవసరం" అని పేర్కొంది. అక్రమ ఇసుక తవ్వకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న కలెక్టర్లను విచారణ చేయకుండా ఈడీని నిషేధించింది మద్రాస్ హైకోర్టు. దీంతో ఆ ఉత్తర్వులను తోసిపుచ్చిన అత్యున్నత న్యాయస్థానం కలెక్టర్లుఈడీ నిర్దేశించిన తేదీలలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. "పీఎంఎల్ఏలోని సెక్షన్ 50 కింద ఈడీ సమన్లు జారీ చేసింది. చట్టం, ఈడీ విచారణ లేదా విచారణ సమయంలో వారి హాజరు అవసరమని భావిస్తే, సంబంధిత అధికారి ఎవరైనా.. ఆ వ్యక్తిని పిలిపించే అధికారం ఉందని స్పష్టంగా తెలియజేస్తుంది. జిల్లా కలెక్టర్లు, సమన్లు జారీ చేయబడిన వ్యక్తులు ఈ సమన్‌లను గౌరవించడం, వాటికి ప్రతిస్పందించడం తప్పనిసరి" అని న్యాయమూర్తులు బేలా ఎం త్రివేది, పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఈడి వంటి ఫెడరల్ ఏజెన్సీల సహాయంతో రాజకీయ ప్రత్యర్థులను కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతృత్వంలోని రాష్ట్రాలు ఆరోపిస్తున్న తరుణంలో కోర్టు ఈ ఆదేశం ఇవ్వడం గమనార్హం.

సోమవారం, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించడానికి ఏడవ సారి ఈడీ సమన్లను దాటవేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఒక ప్రకటనలో, ఈ విషయం సబ్ జుడీస్ అయినందున కేజ్రీవాల్ ఈడీ ముందు హాజరుకావడం లేదని పేర్కొంది. సమన్లను ధిక్కరించినందుకు కేజ్రీవాల్‌పై ఈడీ ఢిల్లీ కోర్టులో ఫిర్యాదు చేసింది. కేసు విచారణ జరిగే మార్చి 16 వరకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకాకుండా కేజ్రీవాల్‌కు కోర్టు మినహాయింపు ఇచ్చింది.

# ఓఆర్ఆర్ టెండర్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించిందని అన్నారు. విదేశీ కంపెనీలతో ఆ సంస్థ చేసుకున్న లావాదేవీలపై కూడా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు.

**ఓఆర్ఆర్ లోపలంతా ఒక యూనిట్‌..**

ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్నంతా ఒక యూనిట్‌గా తీసుకుని హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్రమంగా రీజినల్ రింగురోడ్డు(ఆర్ఆర్ఆర్) వరకు హెచ్ఎండీఏ పరిధిని విస్తరించాలన్నారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానం ఉండేలా రేడియల్ రోడ్లు నిర్మించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్- 2050కి అనుగుణంగా ప్రత్యేక కన్సల్టెన్సీతో నగర అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ తయారు చేయించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 8374 ఎకరాల ల్యాండ్ పార్శిళ్లు ఉన్నాయని, వీటిలో 2031 పార్శిళ్లు వివిధ స్థాయుల్లో కోర్టు కేసుల్లో ఉన్నాయని అధికారులు చెప్పగా.. హెచ్ఎండీఏ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, డిజిటల్, జీపీఎస్ విధానాలతో స్థలాల వివరాలను మ్యాపింగ్ చేయాలని సీఎం సూచించారు. తమ పరిధిలో ఉన్న భూముల నుంచి హెచ్ఎండీఏ ఆదాయం పెంచుకునే చర్యలు చేపట్టాలని, ప్రకటనల ద్వారా కూడా ఆదాయం సమకూర్చుకోవాలని అన్నారు. ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పార్శిల్స్, చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక అధికారులను నియమించి తగిన చర్యలు తీసుకోవడంపై సమావేశంలో చర్చించారు. ఇందుకు డీఐజీ స్థాయి ర్యాంకు ఐపీఎస్ అధికారి ఒకరిని నియమించాలని, ఇద్దరు ఎస్పీ ర్యాంకు అధికారులకు బాధ్యతలను అప్పగించాలని సీఎం సూచించారు.

**దుబాయి తరహాలో మార్చాలి..**

హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ సమీపంలోని పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరంగా ఉండే అందమైన పర్యాటక జోన్‌గా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఎన్టీఆర్ పార్కు, అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరుల జ్యోతి, నెక్లెస్ రోడ్డు నుంచి ఇందిరా పార్కు, సంజీవయ్యపార్కు వరకు ప్రపంచస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ నిబంధనలకు విరుద్ధంగా ఉండే ఆక్రమణల్ని తొలగించి, పర్యాటకులు, నగర ప్రజలు తీరిక వేళలో ఆనందంగా గడిపేలా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని చెప్పారు. దుబాయి తరహాలో స్కైవాక్, ఫుడ్ స్టాల్స్, చిల్డ్రన్ అమ్యూజ్‌మెంట్ పార్క్, గ్రీనరీ ల్యాండ్ స్కేప్‌లు అభివృద్ధి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఆయా ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను మరో మార్గంలో మళ్లించి, పర్యాటక జోన్లుగా మార్చాలన్నారు. ఇందుకు సంబంధించి వెంటనే అంతర్జాతీయ కన్సల్టెన్సీలతో ప్రాజెక్టు నమూనాలను తయారు చేయించాలన్నారు.

**లేఅవుట్ ఖాళీ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలు**

హైదరాబాద్‌తోపాటు వరంగల్, కరీంనగర్ వంటి పట్టణాల్లో లేఅవుట్లలో కమ్యూనిటీ అవసరాలకు ఇచ్చిన స్థలాలు తమ ఆధీనంలో ఉన్నాయా? లేక ఆక్రమణలకు గురయ్యాయా? అని అధికారులను సీఎం ప్రశ్నించారు. ఖాళీ స్థలాలపై వెంటనే సర్వే చేయించాలని ఆదేశించారు. ఆ స్థలాల్లో ఆదర్శపాఠశాలలు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పాఠశాలల ఏర్పాటుకు ముందుకువచ్చే కార్పొరేట్ కంపెనీలు, పేరొందిన యాజమాన్యాలకు వీటిని అప్పగించాలని, ఆయా పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు ఉండేలా చూడాలని సీఎం సూచించారు.

## త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన వారందరికీ రూ.500కే ఎల్పీజీ సిలిండర్ ఇస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణి పేరుతో గత ప్రభుత్వం వేలాది ఎకరాలను ఆక్రమించిందని ఆరోపించారు. అర్హులైన కుటుంబాలకు త్వరలోనే తెల్ల రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. మహిళలకు త్వరలోనే రూ.2,500 సాయం అందిస్తామని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చాలామంది పేదలకు రేషన్ కార్డులు అందక ఇబ్బందులు పడ్డారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నిక సమయంలో కేసీఆర్ కీలక ప్రకటన చేశారు. కానీ ఎన్నికల కోడ్, ఇతరత్రా సమస్యల వల్ల సాధ్యపడలేదు. అయితే కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులోని కొన్ని పథకాలకు కార్డు అనుసంధానం తప్పనసరి కావడంతో చాలామంది వినియోగదారులు కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనతో దరఖాస్తులు చేసుకున్నారు. ఇతర పథకాల కంటే రేషన్ కార్డు జారీ కోసమే ఎక్కువ అప్లికేషన్స్ రావడం గమనార్హం. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి కీలక అప్డేట్ ఇవ్వడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## మేడిగడ్డకు కెసిఆర్ కూడా వెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా ప్రాజెక్టులు పూర్తి కావడానికి లక్షాల 47 వేల కోట్లు కావాలన్నారు ఉత్తమ్. కాళేశ్వరంలో 25వేల కోట్లు పనులు ఎలాంటి డీపీఆర్ లు లేకుండా అలాట్ చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో 94 వేల కోట్ల రూపాయలు కాళేశ్వరం కోసం ఖర్చు చేసి ఐదేళ్లలో 160 టీఎంసీల నీళ్లను మాత్రమే లిఫ్ట్ చేశారని చెప్పారు. ఇందులో ఇరిగేషన్ కోసం వినియోగించింది కేవలం 65 టీఎంసీలే అన్నారు. బీఆర్ ఎస్ తన తప్పును కప్పి పుచ్చుకునేందుకే జిమ్మిక్కులు చేస్తుందన్నారు. మేడిగడ్డపై నిజాలు చెప్పకుండా తప్పుడు ప్రచారం చేస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీఆర్ ఎస్ నేతలు మేడిగడ్డలో పర్యటిస్తామంటున్నారు.. బీఆర్ ఎస్ అవినీతికి ప్రాజెక్టు ఎలా బలైందో చూసి రావాలని మేం స్వాగతిస్తున్నామన్నారు. తంత్ర భారతంతో ఇంత అవినీతి ఎప్పుడూ జరగలేదన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు ప్రాజెక్టులు డ్యామేజ్ అయ్యాయని.. ఆ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ సాధ్యం కాదని.. మేడిగడ్డ సాక్షిగా ప్రజలకు బీఆర్ ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలన్నారు.

## రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ హవా..

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగి ఫలితాలు తారుమారు అయ్యాయి. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్ కౌంటింగ్ ప్రక్రియలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇక్కడి ఫలితం టై కావడంతో ఎన్నికల అధికారులు డ్రా తీశారు. ఈ డ్రాలో బీజేపీ అభ్యర్థిని విజయం వరించడంతో కాంగ్రెస్ ఖంగుతింది. ఈ ఓటమి ఆపార్టీ అధికార పీఠానికి ఎసరు పెట్టే అవకాశం లేకపోలేదు. ఇక యూపీలో 10 స్థానాలకుగాను 8 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగా సమాజ్ వాదీ పార్టీ 2 స్థానాలలో విజయం సాధించింది. ఇక్కడ కూడా క్రాస్ ఓటింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. కర్ణాటక మినహా, యూపీ, హిమాచల్‌ప్రదేశ్‌లలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పెద్దెత్తున జరిగింది. బీజేపీ ఎత్తుగడల ముందు సమాజ్‌వాదిపార్టీ,కాంగ్రెస్‌లు బోల్తా పడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేసిందన్న ఓటమి పాలైన పార్టీలు దుమ్మెత్తి పోశాయి. సీఆర్పీఎఫ్ బలగాలతో తమ శాసన సభ్యులను బీజేపీ కిడ్నాప్ చేసి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిందని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు చేసిన ఆరోపణలతో క్రాస్ ఓటింగ్ ఏస్థాయిలో జరిగిందో అర్థమవుతోంది. పాలకపక్షమైన కాంగ్రెస్‌కు శాసనసభలో కావాల్సినంత బలమున్నప్పటికీ నిన్న జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వి ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీకి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ చేశారు. వీరితో పాటు మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బీజేపీకి తోడుకావ డంతో ఆ పార్టీ అభ్యర్థి గెలుపు సాధ్యమైంది. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్‌లకు చెరో 34 ఓట్లు రావడంతో డ్రా తీశారు. ఈ డ్రాలో బీజేపీ అభ్యర్థి హర్ష మహాజన్ విజయం సాధించడంతో ఉత్కంఠకు తెరపడింది. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిపాలవ్వడంతో ఆ పార్టీపై రేపు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలైనందున హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖవిందర్ సింగ్ సుఖు తక్షణం రాజీనామా చేయాలని మాజీ సీఎం, బీజేపీ నేత జైరాం ఠాకూర్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెజారిటీ కోల్పోయిందని ఆయన అన్నారు. తమపార్టీ బలం 25కు పెరిగిందని ఠాకూర్ ఈసందర్భంగా వెల్లడించారు.కాంగ్రెస్ పరాజయానికి సీఎం సుఖు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. ఇదిలావుండగా, కాంగ్రెస్ ఓటమితో బలంపుంజుకున్న బీజేపీ రేపు శాసనసభలో అవిశ్వాస తీర్మానం పెట్టే యోచనలో ఉంది. అదే జరిగితే కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాలలో ఒకదాన్ని కోల్పోయే పరిస్థితి దాపురించవచ్చు. మరికొద్ది నెలల్లో 56 మంది రాజ్యసభ సభ్యుల స్థానాలు ఖాళీ అవుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం వాటి భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో 41 స్థానాలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 15 స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరిగాయి. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ మూడు రాష్ట్రాలకు సంబంధించి జరిగిన ఈ ఎన్నికల్లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు పోలింగ్ పూర్తి కాగా, 5గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభించారు. కర్ణాటకలో తొలి ఫలితాలు వెల్లడయ్యాయి.అక్కడ కాంగ్రెస్ మూడు స్థానాల్లో విజయం సాధించగా, బీజేపీ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇక్కడ బీజేపీ పాచికలు పారలేదని, ప్రజాస్వామ్యమే గెలిచిందని కాంగ్రెస్ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఎన్నికల ఫలితాల అనంతరం వ్యాఖ్యానించారు.

# భగవద్గీతపై నిరంతర ప్రచారం

## గంగాధర శాస్త్రికి 'కేంద్ర సంగీత నాటక అకాడమీ' అవార్డు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28 (వెలుతురు): ప్రసిద్ధ గాయకులు, భగవద్గీతా గాన, ప్రవచన, ప్రచార కర్త, 'భగవద్గీతా ఫౌండేషన్' వ్యవస్థాపకులు ఎల్ వి గంగాధర శాస్త్రికి భారత దేశపు ప్రతిష్ఠాత్మక 'కేంద్ర సంగీత నాటక అకాడమీ' అవార్డు లభించింది. 2023 సంవత్సరానికి గాను, ఇతర ప్రధాన సంప్రదాయ సంగీత విభాగంలో ఆయనకు ఈ 'అకాడమీ పురస్కారం' లభించింది. తాను అభ్యసించిన కర్ణాటక శాస్త్రీయ సంగీతంతో, భారత దేశపు ఆధ్యాత్మిక సారమైన భగవద్గీత లోని 700 శ్లోకాలలో ఘంటసాల స్వరపరచి పాడిన 108 శ్లోకాలను ఆయన గౌరవార్థం యథాతథంగా పాడడంతో పాటు, మిగిలిన 594 శ్లోకాలను స్వీయ సంగీతంలో, తెలుగు తాత్పర్య సహితంగా గానం చేసి, అత్యున్నత సాంకేతిక విలువలతో రికార్డు చేసి, 'భారతీయ గాయకుడి తొలి సంగీత భరిత సంపూర్ణ భగవద్గీత' గా శ్రీ శ్రీ శ్రీ విశ్వేశ తీర్థ స్వామి, డాఎ ఏ పి జె అబ్దుల్ కలాం చేతులమీదుగా విడుదల చేసి, అంతటి తో తన బాధ్యత తీరిపోయిందని భావించకుండా, స్వార్ధ రహిత ఉత్తమ సమాజ నిర్మాణం కోసం గీతా ప్రచారానికే తన జీవితాన్ని అంకితం చేసినందుకు గంగాధర శాస్త్రి కి ఈ అవార్డు దక్కింది. ఈ మహత్కార్యం చేసినందుకు గతంలో గంగాధర శాస్త్రిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'కళారత్న' (హంస) పురస్కారంతోను, మధ్యప్రదేశ్ లోని 'మహర్షి పాణిని యూనివర్సిటీ' 'గౌరవ డాక్టరేట్' తోను సత్కరించింది. కాగా ఇప్పుడీ అవార్డు



ప్రకటించిన నేపథ్యంలో, 'గీత' పట్ల తన అంకిత భావాన్ని గత 16 సంవత్సరాలుగా గుర్తిస్తూ వచ్చిన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖామంత్రి జి. కిషన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే సంగీత నాటక అకాడమీ చైర్మన్ సంధ్య పురేచకు, జ్యూరీ సభ్యులకు, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖకు గంగాధర శాస్త్రి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఇది తనకు తొలి జాతీయ అవార్డు అన్నారు. ఈ అవార్డు, పాట నేర్పిన తన తల్లి తండ్రులకు, 'గీతా గాన మార్గదర్శి' ఘంటసాలకు, గీతా సద్గురువులకు, శాస్త్రీయ సంగీతం నేర్పిన గురువులకు అంకితమన్నారు. 'భగవద్గీత' అంటే భారతదేశపు ఆలోచనా విధానమని, ఇది మతాలకు అతీతమైన, సర్వజనామోద యోగ్యమైన, ఆచరణీయమైన, అత్యుత్తమమైన కర్తవ్య బోధ అనీ, దీనిని ప్రతి ఒక్కరూ చదివి, అర్థం చేసుకుని, ఆచరించడం ద్వారా స్వార్ధరహిత ఉత్తమ సమాజాన్ని ఏర్పరచవచ్చని, అందుకే తమ 'భగవద్గీతా ఫౌండేషన్' ద్వారా గీతా ప్రచారం కోసమే తన జీవితాన్ని అంకితం చేశానని గంగాధర శాస్త్రి అన్నారు.భగవద్గీతను జాతీయ గ్రంథంగా ప్రకటించడం ద్వారా ఈ దేశపు జ్ఞాన సంపదను గౌరవించాలని భారత ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలనూ కోరుతున్నామని, గీతను పాఠ్యాంశంగా చేర్చి బాల్య దశ నుంచే పిల్లలకు నేర్పించడం ద్వారా, మానవీయ విలువలను పెంపొందించవచ్చని ఆయన అన్నారు. ఇప్పటికే అయోధ్యలో రామాలయ నిర్మాణం ద్వారా భారతీయుల ఆత్మ గౌరవాన్ని కాపాడినందుకు, పాఠ్య పుస్తకాల్లో మన దేశం పేరుని భారత్ గా మార్పుచేసి చరిత్ర ను కాపాడినందుకు కేంద్ర ప్రభుత్వానికి నమస్సులతో కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**ఆలయ కమిటీ చైర్మన్ కోలా రమేష్ గౌడ్**

**నంగునూర్ మండలం, వెలుతురు ఫిబ్రవరి28:**
ఫిబ్రవరి 28 జన జాగృతి నంగునూరు తోకల బండపై శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు ఆలయ కమిటీ చైర్మన్ కోలా రమేష్ గౌడ్ సుదర్శన హోమం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ నంగునూరు గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడి పంట పశు దినదిన అభివృద్ధి చెందాలని ఆ సీతారామచంద్ర



స్వామి వారు కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని భగవంతుని వేడుకున్నానని తెలిపారు గురువారం జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి అందరూ రాగలరని కోరుతూ తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు భక్తులు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ గర్ల్స్ హాస్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కొమ్ము ఉమేష్ యాదవ్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు**

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి28:**
బీసీ గర్ల్స్ హాస్టల్ సమస్యలు వెంటనే సమస్యలు పరిష్కరించాలి లేదంటే కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తాం కొమ్ము ఉమేష్ యాదవ్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు అన్నారు సిద్దిపేట బీసీ గర్ల్స్ హాస్టల్ లో విద్యార్థులకు సమస్యలు నీటి సమస్య నాణ్యతమైన భోజనం టిఫిన్



పెట్టడం లేదు పిల్లలు బాధపడుతూ చెప్తున్నారు పెట్టడం లేదని బీసీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ కి చెప్పడంతో వెంటనే జిల్లా అధికారైన బిసి జిల్లా అధికారి సరోజిని మేడం కి ఫోన్ చేసి వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది చెయ్యని పక్షాన పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ప్రతి సమస్య తెలుసుకొని అధికారులు వెంటనే స్పందించి బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి డిమాండ్ చేసారు

## మార్చి 5న సంగారెడ్డికి ప్రధాని మోడీ

**మోడీ సభ నిర్వహణ కోసం స్థలం ను పరిశీలించిన వెంకటరమణారెడ్డి, సంగప్ప**


**సంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 28:**



మార్చి 5 వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు సంగారెడ్డిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మోడీ గారి సభ నిర్వహణ కోసం పటాన్చెరు, సంగారెడ్డిలో పలు గ్రౌండ్స్‌ని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బిజెపి నాయకులు సంగప్ప,

జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పరిశీలించారు. ఓఆర్ఆర్ పక్కన ఎస్ఆర్ గ్రౌండ్స్, సంగారెడ్డి పట్టణంలో స్టేడియం గ్రౌండ్, తారా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లను పరిశీలించిన బిజెపి నాయకులు వాటి వివరాలను పార్టీ అధిష్టానానికి పంపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి రాణీ రుద్రమ, బిజెపి నాయకులు బొక్క బాల్రెడ్డి, అంజిరెడ్డి, అశోక్ ముస్తాపురే తదితరులు పాల్గొన్నారు.








## తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిందే శ్రీకాంతాచారి ఆత్మార్పణం: సంగప్ప

**నారాయణఖేడ్ వెలుతురు ఫిబ్రవరి 28:**
తెలంగాణ కోసం నిట్టనిలువునా ఆత్మార్పణం చేసుకున్న శ్రీకాంతా చారీ త్యాగం ఎంతో గొప్పదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప అన్నారు. నారాయణఖేడ్ లో శ్రీకాంత చారీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు . జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారీ గారు, శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ పాల్గొన్నారు.



# సంపాదకీయం..

## ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలి!

కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. ప్రతిదానికి కేంద్రం సాయం చేయాలని దేబురిస్తున్నాయి. అదేపనిగా అప్పులు చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నాయి. తెలంగాణనే తీసుకుంటే 75వేల కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తోందని సిఎం రేవంత్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు చూస్తే గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ఎంతగా పెరిగాయో గమనించవచ్చు. ప్రభుత్వ నిర్వహణ అంటే కేవలం అప్పులు చేసి, ప్రజలకు నగదు బదిలీ చేయడం అని జగన్ నిరూపించారు. రాష్ట్రాలన్ని ఇలా దివాళా దిశగా ఉన్నాయి. ఎక్కడా అభివృద్ది కన్నా ఓట్లు రాబట్టే పథకాలే సాగుతున్నాయి. ఇందుకు ఏ రాష్ట్రం కూడా మినహాయింపు కాదు. అభివృద్ధి పక్కకు పోయింది. తెలంగాణలో కాళేశ్వరంపై తప్పులు ఒప్పుకోకుండా బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. ఏ పథకం తీసుకున్నా అవినీతి కనిపిస్తోంది. నోరుంది కదాని బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విపరీత వ్యాఖ్యలు,ఆరోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ఇకపోతే కేంద్రంలో మోడీ ద్వయం రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని చేస్తున్న విన్యాసం చూపరులకు విసుగు తెప్పిస్తోంది. అయితే మోడీని ప్రశ్నించే ముందు తమ రాష్ట్రాల్లో తాము ఎంత సచ్చీలంగా పాలన చేస్తున్నామో ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు గమనించాలి. ప్రజలు చేస్తున్నవిమర్శలకు సమాధానం చెప్పాలి. అలాగని కేంద్రం అధికార దుర్వినియోగాన్ని తప్పు పట్టకుండా ఉండలేం. కేంద్రం చేస్తున్న దుర్వినియోగాన్ని, దుర్మార్గాలను ఎండగట్టాల్సిందే. ఇకపోతే ఆదానీ కుంభకోణాలపై, మోసాలపై చలనం లేని బిజెపి ప్రభుత్వం..సిసోడియా విషయంలో మాత్రం దూకుడు ప్రదర్శించింది. నిజానికి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు కేవలం కక్షసాధింపు వ్యవహారంగా కనిపిస్తోంది. ఎంతమంది అవినీతికి పాల్పడ్డారో వారందరినీ ఒకే గాటన కట్టివుంటే బాగుండేది. రాజకీయ అవినీతిని, కార్పోరేట్ మోసాలను అరికట్టే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ మోడీ మాత్రం విమర్శలను పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పట్టించు కోవడం లేదు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఎంతకాలం ఇలా ముందుకు వెళతారన్నది చూడాలి. సిబిఐ, ఐటి, ఇడి దాడులపై వస్తున్న ఆరోపణలను పట్టించుకోవడం లేదు. ఆయా రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి అధికారాన్ని చేజిక్కించు కుంటున్న తీరు కాంగ్రెస్ పాలనకన్నా దారుణంగా ఉంది. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ఘనత కాంగ్రెస్ దయితే..అంతకుమించిన దారుణాలను ఇప్పుడు మోడీ అనుసరిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టే ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదు. ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరిస్తూనే...అవినీతి నేతలను బొక్కలో తోయాల్సిందే. రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుంది. భారత ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగ వ్యవస్థలు పటిష్టంగా పనిచేయాలి. నిష్పాక్షి కంగా నిర్ణయాలు తీసుకోవాలి. అధికారంలో ఉన్న సమయంలో అధికార పార్టీకి కొమ్ముకాసే విధంగా ఉండరాదు. ఇది ఒక్క కేంద్రం విషయంలో మాత్రమే జరగడం లేదు. రాష్ట్రాల్లో నూ ఇలాగే వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. కేంద్రాన్ని విమర్శిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉంటే అవి రాజకీయ జోక్యంతో రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుంటు న్నాయి. అందుకే రాజ్యాంగ సంస్కరణలు రావాలని కొందరు మేధావులు కోరు కుంటున్నారు. ప్రధానంగా వివిధ దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం,ప్రణాళికా సంఘం అంటే నీతి ఆయోగ్, యూనియన్ పబ్లిక్ సర్వీస్కమిషన్, కంప్ట్రోలర్ అండ్ ఆడిట్జనరల్ వంటి అనేక సంస్థలు జవాబు దారీగా ఉండేలా పటిష్ట రాజ్యాంగం అవసరం. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. భారత రాజ్యాంగ సంస్థల పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉండకుండా చూసుకోవాలి. అందుకు దేశవ్యాప్తంగా చర్చచేయాలి. రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకుని స్వారీ చేసే పాలకుల తీరు మారాలి. ఇలాంటి పాలకులు వస్తారని బహుశా రాజ్యాంగ రచన చేసిన వారు ఊహించ ఉండరు. అందువల్ల వ్యవస్థలను బలోపేతం చేస్తూ..రాజకీయజోక్యం లేని పాలనా సంస్థలను రూపొందించుకోవాలి. కేంద్రంలో లేదా రాష్ట్రంలో అధికరాంలో ఉన్న పార్టీలు తమ అవసరాలకు వాటిని దుర్వినియోగం చేసే విధానాలకు చెక్ పెట్టాల్సిన అసవరం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పాలకులు స్వారీ చేస్తారని ప్రజలు గుర్తించాలి. ఇలా ప్రజలు నిద్రలో ఉన్నంత కాలం పాలకుల తమ విధానాలనే రుద్దుతారు. తాము చేసిందే కరెక్ట్ అని చెబుతారు. దీనిని అడ్డుకోవడం అన్నది ప్రజలు తమ కర్తవ్యంగా గుర్తించాలి. తాము అప్పగించిన అధికారం దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి. ఎన్నికల వేళ ఇలాంటి అనర్థాలపై ప్రజలు చర్చించాలి. రాజ్యాంగ వ్యవస్థల పనితీరు, పాలకుల పనితీరు, అవినీతి పాలనలపై చర్చించాలి. ఎవరు అవినీతికి పాల్పడినా క్షమించరాదు. అందుకు అనుగుణంగా కార్యక్రమాలను ప్రజలే రచించాలి. మేధావులు కూడా మౌనంగా ఉండరాదు. రాజ్యాంగ పరిరక్షణతో పాలకుల అవినీతి, అక్రమాలపై మేధావులు గొంతెత్తాలి. నిరంతరం ప్రజలను జాగరూకత పర్చాలి. సెమినార్లు నిర్వహించాలి. చర్చాగోష్టులు చేయాలి. పాలకుల అవినీతి, అక్రమాలపై గొంతెత్తి నిలదీయాలి. అప్పుడే దేశంలో ప్రజాస్వామ్యం బలపడగలదు.



## బ్రహ్మముహూర్తమే మేలు! (ఆధ్యాత్మికం )

బ్రహ్మ ముహూర్తం లేదా బ్రాహ్మీ ముహూర్తం అన్నది మన సంస్కృతిలో బాగా ప్రాచర్యం కలిగిన అంశం. దీనికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. కశ్యప బ్రహ్మ, వినతల తనయుడు అనూరుడు. సూర్యుని సారథిగా తన పుత్రున్ని చూడాలన్న కోరికతో వినత తన అండం ముందుగా పగులగొట్టి సగం శరీరం ఉన్న అనూరుడిని బయటకు తెచ్చింది. బ్రహ్మ దేవుడు అనూరుడిని ,సూర్యునికి సారథిగా నియమించి , నీవు భూలోకంలో మొదటగా కనిపించిన కాలాన్నే బ్రహ్మ ముహూర్తం అంటారు. ఈ సమయంలో గ్రహాలు,నక్షత్రాలు ఎటువంటి చెడు చేయలేవని వరమిచ్చాడు. ఒక పనిని ప్రారంభించడానికి ఒక సమయాన్ని అనుకొంటూ ఉంటాం. అలా నిర్ణయించుకున్న సమయాన్ని ముహూర్తం అంటారు. ఏదైనా ఒక పని చేయాలనుకోన్నప్పుడు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఒక మంచి సమయాన్ని చూసుకొని దానిని మంచి ముహూర్తంగా నిర్ణఇస్తారు. తెల్లవారుజామును సూర్యోదయానికి ముందు ఉన్న కాలం మంచి ముహూర్తం అంటారు. తెల్లవారుజామును రెండు భాగాలుగా విభజించారు. తెల్లవారుజామున రెండు ఘడియల ముందు కాలాన్ని 48 నిమిషముల ముందు కాలాన్ని ఆసురీ ముహూర్తం అని ఆసురీ ముహుర్తానికి ముందు 48 నిమిషముల ముందు కాలాన్ని బ్రహ్మ ముహూర్తం అంటారు. ప్రతి దినం బ్రహ్మ ముహూర్తమున ప్రారంభించిన పనులు నిర్విరామంగా, ఎటువంటి ఆటంకము లేకుండా జరుగుతాయంటారు. ఎక్కువమంది నూతన గృహప్రవేశంనకు ఈ సమయాన్ని ఎన్నుకుంటారు. ఈ సమయంలో పనులో చేస్తే మన మేధస్సుకు, భగవంతుని ఆశీస్సులు తోడవుతాయని అంటారు. ఆ సమయం ప్రశాంతంగా ఉంటుంది. సత్వగుణ ఆవిర్భావానికి అనుకూలంగా ఉంటుంది. రోజూ ఆ సమయంలో నిద్ర లేవడం ఉత్తమం. ధ్యానానికి, చదువుకోవడానికి ఆ రోజు చేయవలసిన సత్కార్యాలను నిర్ణయించుకోవడానికి అది ఉత్తమ కాలం. బ్రహ్మ ముహూర్తంలో ప్రారంబించాబోయే పనికి తిథి, వార, నక్షత్ర, దుర్ముహూర్త ములను చూసుకోవలసిన పని లేదు. మంచి పని చేయాల్సివచ్చినా , లేదా కొత్త గా ఏదైనా కొనిగోలు చేసి ఉపయోగించాల్సి వచ్చినా , ఆటంకాలు కలుగుతాయేమో అన్న సందేహం లేకుండా ప్రారంభించవచ్చు.

# 'ప్రమాద' భారతం!

భారత దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. ప్రపంచ వ్యాప్తంగా గల వాహనాల్లో ఒక్క శాతం మాత్రమే ఉన్న మన దేశంలో ఏటా ప్రమాదాలలో కన్నుమూస్తున్న వారి సంఖ్య మాత్రం లక్షల్లో ఉండటం ఆందోళన కలిగించే పరిణామం. తాజాగా యువ ఎంఎల్ఎ లాస్య నందిత దుర్మరణం.. రోడ్డు ప్రమాదాలకు ముకుతాడు వేయవలసిన తక్షణావసరాన్ని నొక్కి చెబుతోంది. అవుటర్ రింగ్ రోడ్డుపై అతి వేగంగా వెళ్తున్న ఎంఎల్ఎ కారు అదుపు తప్పి రెయిలింగ్‌ను ఢీ కొనడానికి అతివేగమే కారణమని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. ప్రమాద సమయంలో ఎంఎల్ఎ కారు గంటకు వంద కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు పోలీసుల కథనం. విద్యాధికురాలైన లాస్య నందిత.. తండ్రి అడుగుజాడల్లో ప్రజాసేవ చేయాలని రాజకీయాలను ఎంచుకుని పిన్న వయసులోనే కన్నుమూయడం విషాదకరం. కొన్ని రోజుల క్రితం ఓ రోడ్డు ప్రమాదంలో తృటిలో తప్పించుకున్న ఆమె.. ఈసారి మాత్రం మృత్యువు బారి నుంచి తప్పించుకోలేకపోయారు.

ఎంఎల్ఎ దుర్మరణం పాలైన రోజే శ్రీశైలం ఘాట్ రోడ్డుపై జరిగిన మరొక ప్రమాదంలో 24 మంది క్షతగాత్రులైన సంఘటన తెలుగునాట రోడ్డు ప్రమాదాలు పెచ్చుమీరుతున్నాయనడానికి ఉదాహరణ. ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నవారి సంఖ్య మన దేశంలోనే అధికమని తాజా గణాంకాలు కళ్ళకు కడుతున్నాయి. భారత దేశంలో గంటకు 53 ప్రమాదాలు జరుగుతుండగా, 19 మంది మరణిస్తున్నారని అంచనా. మన దేశంలో 2022లో 4,61,312 రోడ్డు ప్రమాదాలు జరిగితే, 1,68,491 మంది అసువులు బాశారు. అంతకు ముందు ఏడాది నమోదైన మరణాలతో పోలిస్తే ఈ సంఖ్య 9.4 శాతం పెరిగినట్లు భారత రవాణా శాఖ పేర్కొంది. ఇలా మృత్యువాత పడుతున్న ప్రతి పదిమందిలో ఏడుగురు అతి వేగం కారణంగానే చనిపోతున్నారు. నైపుణ్యం లోపించిన డ్రైవర్లు, సాఫీగా లేని రోడ్లు, నిర్వహణ అంతంత మాత్రంగానే ఉన్న వాహనాలు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

దూరప్రాంతాలకు వెళ్లే వాహనాలు ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకోకుండా సాఫీగా ముందుకు సాగిపోయేందుకు నిర్మించిన అవుటర్ రింగ్ రోడ్డు పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతూ ఉండటం కలవరం కలిగిస్తోంది. నాలుగు రోజుల క్రితం ఒఆర్ఆర్‌పై అతివేగంగా వెళ్తున్న ఓ కారు నార్సింగి వద్ద అదుపు తప్పి పైనుంచి కిందకు పడిపోయింది. గత ఏడాది ఒఆర్ఆర్ పై 216 ప్రమాదాలు జరిగితే, 81 మంది మృత్యువాతపడ్డారు. పోలీసులు రహదారి వెంబడి స్పీడ్ గన్లను అమర్చినా గంటకు 120 కిలోమీటర్ల వేగాన్ని మించకూడదంటూ సైన్ బోర్డులు ఉన్నా, విశాలంగా, పలు వరుసల్లో ఉండే ఒఆర్ఆర్‌పై వాహనాల వేగం మితిమీరుతోంది. రద్దీతో కిటకిటలాడే నగరాలు, పట్టణాల్లో కంటే ప్రధాన జాతీయ రహదారులపైనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహనాలను నడిపే సమయంలో తగిన



జాగ్రత్తలు పాటించకపోవడం కొన్ని సందర్భాల్లో పెను ప్రమాదాలకు దారి తీస్తోంది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లు, ఇతర వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వంటివి అనర్థాలకు దారితీస్తున్నాయి. హెల్మెట్ ధరించకపోవడం వల్ల 2022లో 50 వేలమంది ద్విచక్ర వాహనదారులు దుర్మరణం పాలైనట్లు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ నివేదిక వెల్లడించింది. వేగం, మద్యపానం, హెల్మెట్ ధరించటం, సీట్ బెల్టు పెట్టుకోవడం, మైనర్లను వాహనాలకు దూరంగా ఉంచడం- ఈ ఐదు అంశాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కొన్ని ప్రామాణికతలను నిర్దేశించింది. కానీ వీటికి అనుగుణంగా చట్టాల రూపకల్పన చేసిన దేశాలు ఆరు మాత్రమే. చట్టాల పట్ల ప్రజలలో భయభక్తులు లోపించడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని ఒక సందర్భంలో విస్పష్టంగా చెప్పిన కేంద్ర రోడ్డు రవాణా మంత్రి గడ్కరీ, ప్రజల ఆలోచనా విధానం మారితేగానీ ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టదని కుండబద్దలు కొట్టారు. ఏటా రోడ్డు భద్రతా వారోత్సవాలు ఘనంగా జరుపుతున్నా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు ఎప్పటికప్పుడు జరిమానాలు విధిస్తున్నా ప్రమాదాల సంఖ్య తగ్గకపోవడానికి మంత్రివర్యులు చెప్పినట్లు చట్టాలపై వాహనదారులకు ఉన్న చిన్నచూపే కారణం. ఈ దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సరిపోవనడానికి రోజురోజుకీ మితిమీరుతున్న ప్రమాదాలే సాక్ష్యం. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, వాటిని తు.చ తప్పకుండా ఆచరింపజేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

# ఇండియా కూటమి బలపడుతుంది

కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా మిషన్ మొదలయ్యిందని... ఇక బిజెపి ఆటలు సాగవని కాంగ్రెస్ సీనియన్ నేత మల్లు రవి అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న మోడీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఎంతో దూరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. బిజెపి దేశానికే కాదు... రాష్ట్రాలకు కూడా ఏమీ చేయలేదని ప్రజలు కూడా గుర్తించారని అన్నారు. అలాంటి బిజెపిని ఎంత త్వరగా సాగనంపితే అంతమంచిదని అన్నారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం గతంలో ఎప్పుడూ ఇంతగా జరగలేదన్నారు. తమ స్వార్థం కోసం బిజెపి ఎంతటి చర్యలకైనా దిగుతోందన్నారు. విపక్షాలు లక్ష్యంగా చేస్తున్న ఈ చర్యలను ప్రజలు గమనించారని అన్నారు. ప్రజలు అంత అమాయకులు కాదుకదా అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీలను బాగు చేయడం మినహా ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ప్రజల కోసం చేసిన ఒక్క మంచి పథకం ఏదో చెప్పాలని బీజేపీకి సవాల్ విసిరారు. ఆదానీ, అంబానీలకు దోచిపెడుతున్న తీరు వల్ల దేశ అర్థిక వ్యవస్థ దిగజారిందన్నారు. ఢిల్లీలోని బీజేపీ సర్కారును గద్దె దింపే కార్యక్రమం మొదలైందని మల్లురవి వ్యాఖ్యానించారు. ఇండియా కూటమికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ కుట్రలు పన్నుతున్నదని మండిపడ్డారు. అన్ని పార్టీలు కలసి ముందుకు వస్తున్నాయని, విభేదాల సృష్టించి పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. బిజెపి పునాదులు కదులుతున్నాయని అన్నారు. అభివృద్ధికి సహకారం అందించవలసిందిగా కేంద్రంలోని బీజేపీని రాష్ట్రాలు అభ్యర్థిస్తున్నా పట్టింపు లేదు.



జిఎస్టీ భారాలను పట్టించుకోవడం లేదు. అలాగే బిజెపికి రాష్ట్రాలను అభివృద్ధి చేయాలన్న కాంక్ష లేదన్నారు. ఈ నేపథ్యంలో తాము మొదలెట్టిన ప్రత్యామ్నాయ ప్రయత్నం విజయవంతం అవుతుందన్నారు. రాహుల్ నాయకత్వంలో ప్రత్యామ్నాయ వేదిక అయిన ఇండియా కూటమిని ఏర్పాటు చేసి మోడీని గద్దె దించేందుకు సమరశంఖం పూరించామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా గొంతు కలుపుతున్న అన్ని రాష్ట్రాలు కూడా ఇప్పుడు ఏకం అయ్యాయని అన్నారు. నరేంద్ర మోదీ వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించడానికి అందరూ అర్హులేనని ఇతరులకు అభ్యంతరాలు లేవని అన్నారు. బీజేపీనే మళ్లీ అధికారం లోకి వస్తే పరిస్థితి ఏమిటన్నదే ఇప్పుడు అందరిలోనూ చర్చగా మారిందన్నారు. బిజెపికి అంత సీన్ లేదని రానున్న రోజుల్లో మరింత స్పష్టత రాగలదని కాంగ్రెస్ నేత అన్నారు.

అందుకే ఇప్పుడు ప్రతి ఒక్కరూ కూటమి వైపు చూస్తున్నారని అన్నారు. అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందాలన్నది తమ ఆకాంక్ష అని తెలిపారు.

# కాంగ్రెస్ హాట్ సీటుగా ఖమ్మం

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశావహులకు ఖమ్మం సీటు హాట్ కేక్‌లా మారింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి ఇది గ్యారెంటీగా మారింది. దీంతో అందరి కన్నూ ఖమ్మంపై పడింది. కాటికి కాళ్లు చాపుకున్న వారు కూడా మేము సైతం అంటున్నారు. ఇక్కడ ప్రధాన పోటీదారుగా ఉన్న మాజీమంత్రి రేణుకాచౌదరి రాజ్యసభకు వెళ్లడంతో మరికొందరికి ఇప్పుడు ఈ సీటుపై కన్నుపడింది. అయితే అదిష్టానం ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందన్నది పక్కన పెడితే ఎవరికి వారు తామే అర్హులమని కాంగ్రెస్‌లో ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ నేత విహెచ్ కూడా ముందు వరసలోకి వచ్చారు. నాకు అన్యాయం జరిగింది కనుక ఖమ్మం సీటు ఇవ్వాలన్నది ఆన అభిమతంగా ఉంది. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరి స్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబసభ్యులు టికెట్ రేసులో ఉండగా, ఇప్పుడు మరికొన్ని కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి. తమకంటే తమకే అవకాశం కల్పించాలంటూ పార్టీ సీనియర్లు బహిరంగంగా కోరుతున్నారు. ఇలా ఖమ్మం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న డజన్ మంది లీడర్లు ఎవరి ప్రయత్నాల్లో వారుంటే, పొత్తుల్లో భాగంగా ఈ సీటును తమకు కేటాయించాలని సీపీఐ పట్టుబడుతుండడం ఆసక్తి రేపుతోంది. మొత్తంగా ఖమ్మం పార్లమెంట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ ఎక్కువయ్యింది. తొలుత ఇక్కడి నుంచి సోనియాను బరిలోకి దింపాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు తీర్మానం కూడా చేసింది. అయితే అనూహ్యంగా సోనియా రాజ్యసబకు వెళ్లి పోయారు. కనుక ఆమె ఇక పోటీచేసే అవకాశం లేదు. ఒకవేళ ప్రియాంక ఓకే చెబితే ఇక పోటీ అన్నది ఉండదు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ రాజకీయాల్లో ఉంటూ, సోనియా కుటుంబానికి వీరవిధేయుడిగా చెప్పుకునే వీహెచ్ కూడా ఖమ్మం సీటు కోసం పట్టుపడ్తున్నారు. తనకంటే అర్హతలెవరికి ఉన్నాయో చెప్పాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్ కూడా తాజాగా రేసులోకి వచ్చారు. హైదరాబాద్ సెంట్రిక్ గా పాలిటిక్స్ చేసే ఆయన, ఇటీవల ఖమ్మం డీసీసీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖమ్మం పార్లమెంట్ టికెట్ తనకివ్వాలని హైకమాండ్‌ను కోరారు. ఇక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్‌తో పాటు వ్యాపారవేత్త వీవీసీ రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరికి కాంగ్రెస్ ఇటీవల రాజ్యసభ సీటు




కేటాయించడంతో ఆమె పోటీ నుంచి తప్పుకున్నారు. లేదంటే ఆమో కూడా రేసులో ఉండేవారే! మరోవైపు కామ్రేడ్లు కూడా ఖమ్మం సీటుపై కన్నేశారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొని, ఒక్క అసెంబ్లీ సీటుతో సరిపెట్టుకున్న సీపీఐ, ఇప్పుడు తమకొక పార్లమెంట్ సీటు కేటాయించాలనే డిమాండ్ పెట్టింది. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్‌తో చర్చలు జరిపినప్పటికీ పొత్తులు, సీట్ల సర్దుబాటుపై నిర్ణయం హైకమాండ్‌దేనని ఇక్కడి లీడర్లు స్పష్టం చేయడంతో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీపీఐ జాతీయ నేతలు చర్చించినట్టు సమాచారం. రాష్ట్రంలో తమకు పట్టున్న ఐదు ఆప్షన్లను కామ్రేడ్లు ముందుకు తెస్తున్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి స్థానాల్లో ఏదో ఒకటి కేటాయించాలని కోరుతున్నారు. ఇటీవల కొత్తగూడెం అసెంబ్లీ సీటును గెల్చుకోవడంతో పాటు సంస్థాగతం గా బలంగా ఉన్న ఖమ్మం పార్లమెంట్? స్థానం వైపే సీపీఐ మొగ్గుచూపుతోంది. 2014 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు పెట్టుకోగా, ఖమ్మం సీటును సీపీఐకి ఇచ్చారు. ఆ పార్టీకి అప్పుడు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కె.నారాయణ ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. మళ్లీ ఇప్పుడు తమకే కేటాయించాలని సీపీఐ కోరుతోంది. 2014 ఎన్నికల్లో వైసీపీకి సీపీఎం మద్దతివ్వగా, అప్పుడు వైసీపీ తరపున పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలిచారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్‌లో ఉండగా, సొంత తమ్ముడు ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఇప్పుడు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. హైకామండ్ ఎవరిని ఆదరిస్తుందో చూడాలి.




## ఘనంగా విజ్ఞాన దినోత్సవం

# సైన్స్ ఎగ్జిబిషన్

**బోడుప్పల్ వెలుతురు:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.

ఈ సందర్భంగా విదార్థులు తమ సృజనకు పదనుపెట్టి నేటి సమజంలో తమ గుర్తింపు సాదించె విదంగా ప్రతిభ ఉండాలన్నారు. విజ్ఞానశాస్త్ర పరంగా మోడల్స్ రూపంలో ప్రదర్శించారు. అనంతరం ఉపాద్యాయులు మాట్లాడుతూ చిన్ననాటి నుండే సైన్స్ ను ఎగ్జిబిషన్ లను సందర్శించాలని దాని వలన మనలోని పరిపక్వత మెరుగుపడుతుందన్నారు. ఈ ప్రదర్శనలో పాఠశాల ప్రధానోపాద్యాయులు పెద్ది దామోదర్, విజ్ఞానశాస్త్ర ఉపాద్యాయులు శ్రీరాంప్రసాద్, వెంకటేశ్, వనజ, శ్రీదేవి, భాగ్యలక్ష్మీ, అశోక్, మదు మోహాన్, యాదయ్య, సరస్వతి, విద్యాసాగర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

**వెలుతురు న్యూస్, తలకొండపల్లి:**
తలకొండపల్లి మండలం పడకల్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవం లో భాగంగా హెచ్ఎంగా వినయ్ కుమార్, డీఈవోగా వైష్ణవి ఎంఈ ఓ గా అర్చన,డిప్యూటీ



కలెక్టర్గా ఉదయ్ కిరణ్, కలెక్టర్ గా సంజయ్ పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో కార్యక్రమమును విజయవంతం చేశారు. విద్యార్థులందరినీ ప్రోత్సహిస్తూ, ముగింపు సమావేశంలో చక్కగా బోధించిన ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం రామదాసు గారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు రాఘవాచారి, విజయ మోహన్ , గంగాధర్, జయ, బక్య నాయక్, ఆనంద్, శంకర్, భాగ్యమ్మ,, సుజాత, కృష్ణవేణి, ధరణి లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు

# కాంగ్రెస్‌తోనే సాధ్యం...

### సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన శిరీష సత్తూర్...

**శేర్లింగంపల్లి వెలుతురు:**
రాష్ట్రంలో గృహలక్ష్మి , మహాలక్ష్మి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన సందర్భంగా బుధవారం శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీలోని తులసి వనం అపార్ట్మెంట్స్



ముందు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మహిళా నాయకురాలు శిరీష సత్తూరు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి కూన సత్యం గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిరీష సత్తూరు మాట్లాడుతూ ఎన్ని కష్టనష్టాలు వచ్చినా జనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ ఎంతటి నిర్ణయం తీసుకుంటారు అనే దానికి ఉదాహరణ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోపే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 200 యూనిట్ల కరెంటు మరియు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇచ్చి పేద వాళ్ళని ఆదుకున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జిల్లా అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాస్ , తెనాలి పంతులు, పోగు శ్రీనివాస్, రామరాజు, రెహమాన్, లింగం, బాలు, శ్రీను, రాజా, నారాయణ, మనమ్మ , సుజాత, లీల, జమీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## నిమిషం ఆలస్యము అయినా

# పరీక్ష కేంద్రానికి నో ఎంట్రీ

**రామన్నపేట, వెలుతురు న్యూస్:**
యాదాద్రి జిల్లా రామన్నపేట మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ హిందూ కళాశాలలో ఎగ్జామ్ సెంటర్ లో పరీక్షలు నిర్వహించడం జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరిగింది.నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రానికి అనుమతించ బడదు.పరీక్షలు నిర్వహించే సమయం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు. కావున విద్యార్థిని విద్యార్థులు ఉదయం 8:30 నిమిషాలకు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.



# త్వరితగతిన నాళాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**కూకట్‌పల్లి, వెలుతురు:**
మైసమ్మ చెరువు, కాముని చెరువు గుండా వెళ్ళే నాళాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,రెవిన్యూ మరియు వాటర్ వర్క్స్ జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా మైసమ్మ చెరువు, కాముని చెరువు అభివృద్ధి పనుల పై చర్చించి వాటి గుండా వెళ్లే నాలాలను ఎట్టి పరిస్థితుల్లో వర్షాకాలం వచ్చే సమయానికి పూర్తి కావాలని సూచించారు. లేనియెడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. అలాగే అల్లాపూర్ డివిజన్ లోని శబ్దార్నగర్ ,రాజీవ్ గాంధీ నగర్ నాలా అభివృద్ధి కొరకు ఈ సమావేశంలో చర్చించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉన్న ఎడల తెలియపరచాలని అన్నారు. అలాగే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య కూడా రాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సభియా గౌసుద్దిన్, ఎమ్మార్వో స్వామి, డి ఈ ఆనంద్, ఇరిగేషన్ ఎఇ లక్ష్మి నారాయణ, అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం సహకారంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం...

### ఇంటర్, పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్.

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
లక్ష్యం కోసం కనేకలలు కమ్మనివే, కానీ చేరుకునే మార్గంలో ముల్లుంటాయి, భయపడి ఆగిపోతే జీవితం ఎడారి. దాటి వెళ్లగలిగేతే విద్యార్థి జీవితం పూలవనం అవుతుందని, కాబట్టి పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి తల్లిదండ్రుల ఆశయాలను, ఆలోచనలను గౌరవించి, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు, కన్న ఊరికి మంచి పేరు వచ్చేవిధంగా ముందుకు సాగాలని శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు. బుదవారం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం వచ్చే నెలలో ప్రారంభం అయ్యే పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు భారతీయ హై స్కూల్ మరియు ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్వారీ శశిధర్ ఏరాటు చేసిన పరీక్ష పాడ్స్, స్టేషనరీని



విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు, దుర్గేష్, రెహమాన్, శివ, నవాజ్, సయ్యద్, రఫీ, లోకేష్, అబ్దుల్, రాజా, బాలు, నారాయణ, తిరుపతయ్య, సాయిరాం మహిళా నాయకురాలు అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్

# అహింస మార్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### - కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
గిరిజన అభివృద్ధి శాఖ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణ పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ సంత్ సేవలల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముఖ్య అథితిగా పాల్గొన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గిరిజన సాంప్రదాయంలో స్వాగతం పలికారు గిరిజనులు,, గిరిజన అభివృద్ధి శాఖ అధికారులు..గిరిజన తలపాగాతో సంత్ సేవాలాల్ మహారాజ్ పూజలో పాల్గొన్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆ కాలంలోనే అహింస పద్ధతి గురించి సమాజానికి తెలియజేసిన గొప్ప వ్యక్తి సంత్ సెవాలాల్ అన్నారు. జంతు బలి లాంటి మూఢనమ్మకాలను, మత్తు పానీయాలకు బానిసలవుతున్న ప్రజలను మార్పు కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు.

గత ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా మార్చింది కాని పంచాయతీ భవనాలను నిర్మించడానికి నిధులు ఇవ్వలేదని



విమర్శించారు.గిరిజన తండాల సమస్యలను గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

మునుగోడు నియోజకవర్గంలో బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి కులానికి భవన్ కడతానని ప్రకటించాడు కానీ కట్టలేదు

కానీ వేల ఎకరాల ఫామ్ హౌజ్ కట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. తన ఫామ్ హౌస్ చుట్టూ మంచి మంచి రోడ్లు వేయించుకున్నాడు కానీ గిరిజన తండాలలో మాత్రం రోడ్డు లేవని అన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణపూర్ ఎంపిపి గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడివో, బాలునాయక్, బిక్షపతి నాయక్,చౌటుప్పల్ ఎంపిపి తాడూరి వెంకటరెడ్డి, నారాయణపూర్ మండలం నాయకులు ఉప్పల లింగస్వామి, మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కురిమిద్దె లింగన్న జీవితం భావితరాలకు ఆదర్శం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
అసమానతలు లేని సమాజ స్థాపన కోసం విద్యార్థి దశ నుండే నిర్విరామ పోరాటం చేసిన గొప్ప యొధుడని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు అన్నారు.సంస్థాన్ నారాయణపురం మండలంలోని కోతుల పురం గ్రామంలో కురుమిద్దె లింగయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అనేక పర్యాయాలు కమ్యునిస్టు పార్టీ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడరు. పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసిన గొప్ప నేత కురిమిద్దె లింగయ్యన్నారు... ఆశయ సాధన కోసం మునుగోడు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు...రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేసి విజయం సాధించిన ఘనత కురిమిద్ద లింగయ్యకు సొంతమని అన్నారు...నారాయణపురం మండలంలో కామ్రేడ్ గులాం రసూల్ కుడి భుజంగా ఉంటూ అనేక ఉద్యమాల్ని నిర్మించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని విద్యార్థి దశ నుండే ఉద్యమాల వైపు ఆకర్షితులై



కమ్యూనిస్టు పార్టీ విధానాలకు కట్టుబడి 24 సంవత్సరాలు మండల కార్యదర్శిగా నిస్వార్ధంగా పేదల కోసం పనిచేసిన నేత అని కొనియాడారు.పేద ప్రజలందరి జీవితాలలో చిరస్థాయిగా బ్రతికే ఉంటాడని రెపరెపలాడే ఎర్రజెండాలో నిత్యం వెలుతురై విరాజిల్లుతాడని, ఆయన కలలుగన్న కమ్యూనిస్టు రాజ్యాన్ని



నెలకొల్పి అసలైన నివాళులు అర్పించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పల్లా వెంకటరెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు, గోదా శ్రీరాములు, నెల్లికంటి సత్యం, ఉజ్జిని యాదగిరి రావు, బచ్చనగోని గాల్లయ్య యాదవ్, కురిమిద్ద శ్రీనివాసు, దుబ్బాక బాస్కర్,పొట్ట శంకరయ్య, పొట్ట సత్యం, ప్రజానాట్యమండలి కళాకారులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## విజయ సంకల్పయాత్రను
# విజయవంతం చేయండి

### పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 :**
మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేటనేడు నిర్వహించనున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని పెద్దశంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు సాధించడమే ధ్యేయంగా చేపట్టిన విజయసంకల్పయాత్ర ఈనెల 29న నారాయణఖేడ్ కు చేరుకుంటుంది అని రాజీవ్ చౌరస్తా వద్ద నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రివర్యులు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి.. సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి.. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. విజయ్ కుమార్ అంజయ్య . బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ మున్సిపల్ నూతన చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెట్కార్

### వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపల్ నూతన చైర్మన్గా ఆనంద స్వరూప్ సెట్ కార్ వైస్ చైర్మన్గా దారం శంకర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం 11 గంటలకు నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో కౌన్సిలర్లు ఓటింగ్లో పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి వసంత కుమారి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,




మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు వివేక్ , రాజేష్ చౌహన్, నర్సింలు, లక్ష్మీ శేత్కర్ ,సంధ్యారాణి ,సవిత ,కవిత , ఫరానా బేగం , శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అప్పారావు శేట్ కార్, శ్రీనివాస్ . పండరి రెడ్డి. ముంతాజ్. షాదుల్లా. తాయర్. సుబ్బుర్. అశోక్ గౌడ్. సంజీవరెడ్డి. అశోక్ రెడ్డి.అధికారులు పాల్గొన్నారు.

## పాశ్చాత్తాపం



ఒక గ్రామంలో రామయ్య అనే వ్యక్తి ఉండేవారు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.కొడుకు పేరు విరాట్. కూతురి పేరు జాను. రామయ్యకు కూతురు అంటే నచ్చేది కాదు. కొడుకు అంటే ప్రాణం. సీతమ్మకి ఇద్దరూ సమానం. జానునీ ప్రభుత్వ పాఠశాలకి,విరాట్ ను ప్రైవేట్ పాఠశాలకి పంపించేవారు. వాళ్ళు ఇద్దరు వ్యవసాయం చేసేవారు. జాను మాత్రం చక్కగా చదువుకునేది. విరాట్ కి చదివంటే నచ్చదు. అసలు చదివేవాడు కాదు.

ఒకరోజు దసరా పండుగ వస్తుంది. పిల్లలు ఇద్దరు నాన్న నాన్న మా ఇద్దరికీ బట్టలు కొని పెట్టవా అని అంటారు. రామయ్య కొడుకు విరాట్ ని తీసుకొని బట్టల దుకాణానికి పోయారు కానీ విరాట్ మాత్రం నాకు ఇది కావాలి అది కావాలి అని చాలా ఖర్చు చేశాడు. కూతురికి మాత్రం మామూలుది కొన్నాడు. ఇద్దరూ ఇంటికి వచ్చారు.అయినా జాను చాలా సంతోష పడింది. ఆ రోజు అలా గడిచిపోయింది. కొన్ని సంవత్సరములు తర్వాత విరాట్ కు చాలా దురాశ.

జాను చక్కగా చదువుకొని ఒక పెద్ద డాక్టర్ అయ్యింది. విరాట్ వీధిలో తిరుగుతూ ఉండేవాడు. రామయ్య కి ఒక ఆలోచన వచ్చింది. సీతమ్మని పిలిచి జానుకి పెళ్లి చేయాలి అని అంటాడు. సీతమ్మ ఇప్పుడు ఎందుకండీ తర్వాత చేద్దాం అని అన్నది. రామయ్య వినలేదు. పెళ్లి చేయాలి అని అనుకున్నాడు. ఒకరోజు రామయ్య కి జ్వరం వస్తుంది.కొడుకుని పిలిచి కొంచెం మంచి నీళ్లు ఇవ్వమని అడిగాడు. కానీ కొడుకు నేను రాను.ఛీ ఛీ నేను నీకు మంచి నీళ్ల తేవాలా అని పలికాడు. జాను మాత్రం వెంటనే నీళ్లు తీసుకొని వచ్చింది. అప్పుడు రామయ్య కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. అప్పటి నుంచి కూతురు మీద ప్రేమ పెరిగింది.అపపటి నుండీ అందరూ చాలా సంతోషంగా ఉన్నారు.

ఇది ఇలా ఉంటే కొడుకు నాకు ఆస్తి కావాలి అని అంటాడు. అప్పుడు రామయ్య మనందరం ఒకటే కదా మరి నీకు ఎందుకు ఆస్తి అని అన్నాడు. విరాట్ కి చాలా కోపం వచ్చింది. ఏదో ఒకటి చేసి ఆస్తిని పొందాలి అని అనుకున్నాడు. అప్పుడు ఒక ఆలోచన వచ్చింది. రామయ్య సీతమ్మ ఇద్దరు లేకుంటే ఆస్తి మొత్తం నాదే అని అనుకున్నాడు. జానులేని సమయం చూసి అన్నంలో విషం కలిపాడు. అదృష్ట వశాత్తు ఆ అన్నం పిల్లి తిన్నది. కొంత సేపటికి ఆ పిల్లి మరణించింది.విరాట్ పన్నాగం బయటపడింది. ఇంట్లో ఉన్న డబ్బు బంగారం మొత్తం తీసుకొని పారిపోయాడు.

జానుకి పెళ్ళి చేసి ఆ దంపతులు సంతోషంగా గడుపుతున్నారు.కానీ విరాట్ జల్సాలకు అలవాటు పడితన చేతిలో ఉన్నవి మొత్తం ఖర్చు చేసాడు. తర్వాత ఎవరు పనిలో పెట్టుకోలేదు.తినడానికి తిండి దొరక్క నానా ఇబ్బందులూ పడ్డాడు. ఇంటికి వచ్చి తల్లి తండ్రుల కాళ్ళపై పడ్డాడు. తను చేసిన తప్పుకి పాశ్చాత్తాపపడ్డాడు..కన్నతీపితో వారు అతనిని అక్కున చేర్చుకున్నారు. అప్పటి నుంచి విరాట్ వ్యవసాయం చేస్తూ తల్లి తండ్రుల తో హాయిగా జీవించసాగాడు.

– ఎస్.అమల
**10వ తరగతి**
**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లెల్ల మండలం :తంగళ్ళపల్లి**
**జిల్లా :రాజన్న సిరిసిల్ల**

## నాన్న

కుటుంబాన్ని పోషించేవాడు నాన్న
మనకు సమాజాన్ని చూపించేవాడు నాన్న
మాట కఠినంగా ఉన్న ప్రేమ ఎంతో ఉంటుంది నాన్న
మంచి చదువులు చదివించేది నాన్న
తప్పులు సరిదిద్దేది నాన్న
కష్ట సుఖాలలో నిలిచేది నాన్న
అందరి గుండెల్లో నిలిచేది నాన్న
లోకంలో గొప్పవాడు నాన్న



మాలోత్ నిర్మల
**ఎనిమిదో తరగతి**
**ZPHS హవేలీ ఘనపూర్**
**మెదక్ జిల్లా**



## ఖేడ్ మైనారిటీ స్కూల్ & కళాశాలలో
# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో జాతీయ సైన్స్ దినోత్సవం బుధవారం నారాయణఖేడ్ మైనారిటీ స్కూల్ %ఌ% కళాశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే తయారు చేయించిన వివిధ రకాల నమూనాలను ప్రదర్శించారు. ఈ నమూనాలలో వాతావరణ కాలుష్యం, చంద్రయాన్ త్రీ ప్రయోగం,మానవ జీర్ణ వ్యవస్థ,శ్వాసక్రియ వ్యవస్థ వంటి నమూనాలు కళ్ళకు కట్టినట్లుగా విద్యార్థులు తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ 1928లో రామన్ ఎఫెక్ట్ ఫలితంగా సైన్స్ అభివృద్ధి పథంలోకి వచ్చిందని, సీవి రామన్ కి నోబెల్ పురస్కారం,భారతరత్న వంటి అవార్డులు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ఏ ఖాదర్, సైన్స్ టీచర్ రమేష్ రెడ్డి,అస్ర సుల్తాన, రాజులు, స్కూల్ కో-ఆర్డినేటర్ తారా సింగ్, జి జ్యోతి, వి.జ్యోతి,వాజీద్, అనితా, నహీద్ ఉన్నిసా, వార్డెన్ ఇబ్రహీం, పీఈటి అజీజ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాధ్యం కానీ హామీలతో ప్రజలను
# ఆగం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ యువ నాయకులు పర్షరాములు గౌడ్



**నంగునూరు మండలం, వెలుతురు ఫిబ్రవరి28:**
వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుబంధు రూ.10వేలు ఇస్తారు కాంగ్రెస్ వచ్చిన తర్వాత రూ.15వేలు ఇస్తామని అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి చెప్పాడని ప్రభుత్వం వచ్చినా ఇప్పటి వరకు రైతుబంధు పూర్తి స్థాయిలో ఇవ్వకుండా రైతుల ఉసురు తీస్తున్నారని విమర్శించారు జనవరిలో ఇవ్వాల్సిన రూ.2వేల పెన్షన్ను ఫిబ్రవరిలో ఇచ్చి జనవరి పెన్షన్ను ఎగ్గొట్టారన్నారు. రెండు లక్షల రుణమాఫీ అమలు సంగతి కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. మార్పు పేరుతో బస్సుల్లో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పించి 6.50లక్షల ఆటో డ్రైవర్లను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసిందన్నారు.

ఉపాధి కరువై 12 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే ఒక్క మంత్రి కూడా వారి కుటుంబాలను పరామర్శించలేదని విమర్శించారు బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ 24 గంటల కరెంట్ సరఫరా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలకే రోజుకు 15 నుంచి 16గంటల కరెంట్ ఇస్తుందన్నారు. ఎంత ఒత్తిడి తెచ్చినా పదేండ్లలో ప్రాజెక్టులను కేంద్రానికి కేసీఆర్ అప్పజెప్పలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలలకే ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పిందన్నారు
అబద్దాల పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను ఆగం చేస్తూ తిరకస్తు పథకాలుగా చిత్రీకరించిదమళ్లీ రాబోయే పార్ల మెంట్ ఎలక్షన్ల కొరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు భరించలేని కడుపు నొప్పితో బలవంతంగా డొంక తిరుగుడుగా అమలు చేయాలని ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తూ మళ్లీ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్న గుంపు మేస్త్రి ప్రజా పాలన దీనికి ఉదాహరణ ఆయన ప్రకటించుకున్న 6 గ్యారెంటీలలో 500 గ్యాస్ పథకం నీ నిజాయితీ నీ ప్రజాపాలనలోన తెలిసింది గ్యాస్ సిలిండర్ పథకం ప్రజలను మోసం చేసి గ్యాస్ ఏజెన్సీ నీ బినామీలను నీ వాళ్లను బ్రతికించుకునే విధంగా పథకాన్ని ఏర్పాటు చేసుకున్నామని అర్థం అవుతుంది.

వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో తెలంగాణ ప్రజలు నీ అహంకార దొరానికి తగిన బుద్ధి చెబుతారు. ఈ కార్యక్రమంలో మయోజ్ రాజు బీఆర్ఎస్ యూత్ నాయకులు చింటు గౌడ్ ఇమ్రాన్ అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్కు చెందిన యూఆర్ అడ్వాన్స్ థెరప్యూటిక్స్కు
# ఉత్తమ అంకుర పరిశ్రమ పురస్కారం

### హెచ్ఐసీసీలో జరుగుతున్న బయో ఏషియా సదస్సులో
### తెలంగాణ గవర్నర్ శ్రీమతి తమిళిసై చేతుల మీదగా అందుకున్న కంపెనీ సీఈవో డాక్టర్ జగన్మోహన్ రెడ్డి




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**
యూఆర్ అడ్వాన్స్ థెరప్యూటిక్స్ కు ఉత్తమ అంకుర పరిశ్రమ పురస్కారం లభించింది. హైదరాబాదులోని హెచ్ఐసీసీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ శ్రీమతి తమిళి సై ఈ పురస్కారాన్ని కంపెనీ సీఈవో డాక్టర్ జగన్మోహన్ రెడ్డికి అందజేశారు. హెచ్ఐసీసీలో బయో ఏషియా 2024 సదస్సులో భాగంగా దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 75 అంకుర పరిశ్రమలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. ఈ సందర్భంగా ఎంపిక చేసిన ఐదు ఉత్తమ అంకుర పరిశ్రమల్లో యూఆర్ అడ్వాన్స్ థెరప్యూటిక్స్ కూడా ఒకటిగా నిలిచింది.

మానవ శరీరంలో ఉండే సొంత మూలకణాల ద్వారా మొత్తం మూడు పొరల కార్నియాను పునరుత్పత్తి చేయగలిగే ఇంప్లాంట్లను యూఆర్ అడ్వాన్స్ థెరప్యూటిక్స్ అభివృద్ధి చేస్తోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంలో కొన్ని పరిమితులు ఉన్నాయి. క్లినికల్ ట్రయల్స్ లో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంలో మానవ మృతదేహాల్లోని కణజాలాల మాట్రిక్స్ ను ఉపయోగించి రెండు పొరల కార్నియాను మాత్రమే అభివృద్ధి చేయగలుగుతున్నారు. దీనివల్ల వ్యాధులు సోకే అవకాశం ఉంది.

ఈ కార్నియా పొరలను శరీరం తిరస్కరించే అవకాశం కూడా ఉంది. హైదరాబాద్ కు చెందిన యూఆర్ అడ్వాన్స్ థెరప్యూటిక్స్ ఈ పరిమితిని సమర్థంగా అధిగమించింది. ప్రయోగశాలలో మూలకణాల నుంచి అభివృద్ధి చేయడం వల్ల శరీరం నుంచి తిరస్కరణ ఎదురుకాదు. కచ్చితమైన నాణ్యత ప్రమాణాలతో ఎన్ని కావాలంటే అన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. సాధారణంగా, మరణించిన వారి నేత్రాల నుంచి కార్నియాను సేకరించి అవసరమైన వారికి అమరుస్తారు. అయితే నేత్రదాతల సంఖ్య తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రతి 70 మంది అవసరార్థుల్లో ఒకరికే కార్నియా అందుబాటులోకి వస్తోంది. యూఆర్ అడ్వాన్స్ థెరప్యూటిక్స్ అభివృద్ధి చేసిన పరిజ్ఞానం ఈ సమస్యను పరిష్కరిస్తుంది.

## మహాత్మ జ్యోతిబాపూలే కార్యక్రమం




**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 28:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని జూకల్ శివారులో గల మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ అండ్ కాలేజీలో సైన్స్ డే కార్యక్రమాన్ని బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి.వి.రామన్ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి విషయంలో నిజాన్ని తెలుసుకోవడమే సైన్స్ సబ్జెక్ట్ అని, స్టూడెంట్స్ కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఎప్పటికీ ఇంట్రెస్ట్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా స్టూడెంట్స్ మీద ఎక్స్పరిమెంట్లు తయారుచేసి వాటి ఉపయోగాన్ని వివరించారు. కార్యక్రమంలో టీచర్లు స్టూడెంట్స్ పాల్గొన్నారు.




# ప్రపంచాన్ని ఐక్యం చేసిన మోదీ

## పాక్‌ను ఏకాకిని చేశారు.. ఉగ్రవాదాన్ని అంతం చేశారు: కిషన్‌రెడ్డి

## మహానీయులకు కాంగ్రెస్,బీఆర్ఎస్ అవమానం: సంజయ్

**జహీరాబాద్, ఫిబ్రవరి 28:,(వెలుతురు):** ప్రధాని మోదీ ప్రపంచ దేశాలను ఐక్యం చేసి.. పాకిస్తాన్‌ను ఒంటరి చేశారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. మోదీ హయాంలోనే భారత ప్రజలకు సమర్థ పాలన అందుతోందని చెప్పారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 60 ఏళ్లలో ఐఎసఐ లాంటి ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపి కాంగ్రెస్ దేశాన్ని భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఉగ్రవాద సంస్థలకు మోదీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ప్రపంచదేశాల ముందు పాకిస్తాన్‌ను ఏకాకి చేసిన ఘనత మోదీకే దక్కిందని తెలిపారు. మార్చి 5న సంగారెడ్డికి ప్రధాని వస్తున్నారని వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మహానీయులను అవమానపరుస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో సంజయ్ బుధవారం పాదయాత్ర నిర్వహించారు. పీవీ నర్సింహారావుకు భారతరత్న వచ్చిన సందర్భంగా వంగరలోని ఆయన కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా సంజయ్ విలేకరులతో మాట్లాడారు. ప్రపంచ దేశాలు పీవీని కొనియాడుతుంటే సొంత పార్టీ కాంగ్రెస్ ఆయనను మరచిపోయిందని విమర్శించారు. పీవీ స్ఫూర్తి ముందు తరాలకు తెలియాలనే లక్ష్యంతో కేంద్రం ఆయనకు భారత రత్న ప్రకటించిందని తెలిపారు.

100 రోజుల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే ఆ పార్టీ నాయకుల భరతం పడతానని సంజయ్ హెచ్చరించారు. రాముడి జన్మస్థలాన్ని ప్రశ్నించే వాళ్లను తాను నిలదీస్తే.. తల్లిని అవమానించానంటూ.. ఆమెను అడ్డుపెట్టుకుని ఈ ప్రాంత మంత్రి రాజకీయం చేస్తున్నాడని మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పరోక్ష ఆరోపణలు చేశారు. కేసీఆర్ తెలంగాణను నాశనం చేస్తే కాంగ్రెస్ సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకుందని మండిపడ్డారు. కాగా, సంజయ్ గురువారం ఢిల్లీకి వెళ్లనున్నారు. దీంతో గురువారం జరగాల్సిన పాదయాత్ర శుక్రవారానికి వాయిదా పడింది.

పీవీ కుటుంబ సభ్యులను కలిసిన అనంతరం వంగర నుంచి భీమదేవరపల్లికి వెళ్తుండగా వంగర బస్టాండ్ సమీపంలో బండి సంజయ్ కాన్వాయ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు కోడిగుడ్లు విసిరారు. దీంతో సంజయ్ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, ఇంటెలిజెన్స్ వైఫల్యంతోనే తన కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి జరిగిందని మండిపడ్డారు. కాగా, కాంగ్రెస్ కార్యకర్తలే కోడిగుడ్లతో దాడి చేశారని ఆరోపిస్తూ ముల్కనూర్‌లో బీజేపీ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

# వంగరలో బండి కాన్వాయ్‌పై దాడి

## కోడిగుడ్లతో దాడి చేసిన దుండగులు

## పివి స్వగ్రామంలోనే ఇంతదారుణం అని బండి విమర్శ

## పివికి భారతరత్న ఇచ్చి మోడీ గౌరవించారని వెల్లడి

**హన్మకొండ,ఫిబ్రవరి28 (వెలుతురు):** భాజపా ఎంపీ బండి సంజయ్ కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి జరిగింది. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో బుధవారం చోటుచేసుకుంది. ప్రజాహిత యాత్రలో భాగంగా సంజయ్ అక్కడ పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో వంగరలో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఇంటిని సందర్శించారు. అనంతరం ముల్కనూర్ బయల్దేరుతుండగా ఇద్దరు వ్యక్తులు కోడిగుడ్లు విసరడంతో అవి కాన్వాయ్‌లోని మీడియా వాహనంపై పడ్డాయి. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని భాజపా నేతలు ఆరోపించారు. పోలీసులకు ముందే సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో కోడిగుడ్లతో దాడి జరిగినా వారు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు భద్రత అక్కర్లేదు. పోలీసులు నాతో రావొద్దు. నా రక్షణ మా కార్యకర్తలే చూసుకుంటారని మండిపడ్డారు. ఈ ఘటనతో హనుమకొండ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కాన్వాయ్ పై గుర్తు తెలియని దుండగులు కోడిగుడ్లతో దాడితో పోలీసులు కూడా అలర్ట్ అయ్యారు. భీమదేవరపల్లి మండలం వంగరలో ఘటన జరిగింది. పీవీ నరసింహారావు స్వగ్రామంలో పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి వెళ్తుండగా కాన్వాయ్ పై కోడిగుడ్లు పడటం స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీసింది. పీవీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రధానిగా పనిచేసిన ఏకైక నాయకుడు పీవీ నర్సింహారావు అని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ రీవిగా, పీవీ బహుభాషా కోవిదుడు, కవిగా, చనిపోతే కనీసం ఢిల్లీలో అంత్య క్రియలు జరపకుండా పీవీ ఆత్మను, ఆయన కుటుంబ సభ్యులను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. పీవీని



రచయితగా, జర్నలిస్టుగా పనిచేశారని తెలిపారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని గట్టెక్కించి దేశానికి ఎనలేని సేవలను చేశారని చెప్పారు. అలాంటి వ్యక్తికి భారత రత్న ప్రకటించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. పీవీలాంటి గొప్ప వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఎందుకు అవమానించిందో ఇప్పటికీ వివరణ ఇవ్వలేదన్నారు.

పీవీకి భారతరత్న ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం కూడా వ్యక్తం చేయలేదని విమర్శించారు.


# ఆనాడు మేడిగడ్డకు రానన్నారు కదా...

## ఇప్పుడెందుకు మేడిగడ్డకు వెళుతున్నారు

## బొందలగడ్డతో పోల్చింది మీ నాయనే కదా

## కెటిఆర్‌కు జగ్గారెడ్డి చురకలు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(వెలుతురు):** ఆనాడు మేడిగడ్డకు రాన్న వారు ఇప్పుడు ఎందుకు వెళుతున్నారని బిఆర్ఎస్ నేతలను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నిలదీసారు. మేడిగడ్డనా? బొందలగడ్డనా? ఏం పీకడానికి మేడిగడ్డకు పోతున్నారు' అని కేసీఆర్ మాట్లాడారని.. గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ' ముఖ్యమంత్రిగా పని చేసిన ఓ వ్యక్తి అలాంటి మాటలు మాట్లాడటం సమంజసమేనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 70 ఏళ్ల కేసీఆర్‌కే అంత కోసం వస్తే.. యంగ్ డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు ఆవేశం రాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన అవినీతిని బయటపెట్టడానికే తాము మేడిగడ్డకు వెళ్లామని ఉద్ఘాటించారు. కేటీఆర్ మీ నాన్నకు అలా మాట్లాడ కూడదని బుద్ధి చెప్పు' అని జగ్గారెడ్డి సూచించారు. అలాగే.. మేడిగడ్డని బొందలగడ్డతో పోల్చకూడదని మీ మేనమామ అయిన కేసీఆర్‌కు చెప్పు అని హరీష్ రావుకి చెప్పారు. మేడిగడ్డను బొందలగడ్డతో పోల్చిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పేదాకా కేసీఆర్,



కేటీఆర్, హరీష్ రావులను వదిలేదే లేదన్నారు. ప్రభుత్వం మేడిగడ్డకు రమ్మన్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదన్న ఆయన.. ఇప్పుడు మీరు రమ్మంటే మేమెందుకు వస్తాం? అని కౌంటర్ ఇచ్చారు. కడియం శ్రీహరి గురించి మాట్లాడి టైం వృద్ధా అని, బాల్క సుమన్ ఒక బచ్చా అని సెటైర్లు వేశారు. ఇక ఈ ప్రపంచంలో ప్రజలెవ్వరూ దేవుడిని మొక్కడం లేదు, మేము మాత్రమే మొక్కుతున్నాం అన్నట్లుగా ఉంది బండి సంజయ్ (ఃజీనిటతి ఖాజీనితీజా) వ్యవహారమని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. శ్రీరాముడు బీజేపీలో కొంతమందికే దేవుడా? అని ప్రశ్నించారు. శ్రీ రాముడు తన తల్లిని గౌరవించే మహానుభావుడని, తల్లి మాటలు కాదనకుండా వనవాసానికి పోయిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. కానీ.. బండి సంజయ్‌లో రాముడి విలువలు ఏమాత్రం లేవని తూర్పారపట్టారు. పొన్ననీ ప్రభాకర్ తల్లిపై కామెంట్ చేసి.. శ్రీరాముడికున్న విలువల్ని బండి సంజయ్ తగ్గించారని విమర్శించారు. బేషరతుగా పొన్నం ప్రభాకర్‌కు క్షమాపణలు చెప్పాలన్నారు. మీ అమ్మను ఒక మాట అంటే.. నీకు కోపం రాదా బండి సంజయ్? అని అడిగారు. ఓట్ల కోసమే రాముడిని వాడుకుంటున్నారని, రాముడికున్న గొప్ప చరిత్రను దిగజారుస్తున్నారని మండిపడ్డారు.

# హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

## హైరైజ్ అనుమతులపై కీలక ఫైళ్లు స్వాధీనం

## ఫైళ్లను సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(వెలుతురు):** హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు కలకలం రేపుతున్నాయి. హెచ్ఎండీఏ కార్యాలయంలో బుధవారం ఉదయం నుంచి విజిలెన్స్ సోదాలు కొనసాగాయి. 50 మంది స్పెషల్ టీమ్‌తో సోదాలు చేపట్టారు. గత ప్రభుత్వంలో అనుమతి ఇచ్చిన ఫైల్స్‌ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మైత్రీవనం నాలుగో అంతస్తులో ఉన్న అన్ని ఫైల్స్‌ను విజిలెన్స్ సీజ్ చేసింది. అంతేకాకుండా.. స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని ఏడో అంతస్తులో కూడా తనిఖీలు చేస్తున్నారు. అరెస్ట్ వారెంట్‌తో వెళ్లిన విజిలెన్స్ నిఘా టీం.. హెచ్ఎండీఏ ఇద్దరు డైరెక్టర్లు గతంలో అనుమతించిన ఫైల్స్‌పై ఆరా తీశారు. ఆన్‌లైన్ డేటా నుంచి చెరువులు మాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నాలుగు రోజుల క్రితమే దాడులు జరుగుతాయని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులను ముందే హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 3,500 చెరువుల డాటా ఆన్‌లైన్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చెరువుల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమ లే-అవుట్, బిల్డింగ్ అనుమతులపై దర్యాప్తు చేస్తున్నారు. హెచ్ఎండీఏలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ కూడా దాడులు నిర్వహించింది. ఫైళ్లను పరిశీలించే క్రమంలో హెచ్ఎండీఏలోని ఘట్‌కేసర్, శంషాబాద్, శంకర్‌పల్లి జోన్‌లకు చెందిన ప్లానింగ్ అధికారులు, ఏపీఓలను తమ వద్దకు రప్పించి పలు అనుమతులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా 2018 నుంచి 2023 వరకు పని చేసిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ హయాంలో ఇచ్చిన హై రైజ్ భవనాల అనుమతులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు.



# కారు బైకు ఢీకొని ముగ్గురు మృతి

## మరో ఆరుగురికి గాయాలు


## కేసు నమోదు చేసిన రాజగోపాలపేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి

**నంగునూర్ మండలం, వెలుతురు ఫిబ్రవరి28:** నంగునూర్ మండలం రాంపూర్ క్రాసింగ్ నుండి బద్దిపడగ వెళ్లే దారిలో శ్రీనిధి రైస్ మిల్లు కోళ్ల ఫామ్ దగ్గర కారు బైకు ఢీకొని ముగ్గురు మృతి చెందడం జరిగింది మిగతా వారికి గాయాలయ్యాయి వారికి అంబులెన్స్ లో సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్ పంపించడం జరిగింది.

చనిపోయిన వారిలో ఒకరు నాగరాజుపల్లి గ్రామానికి చెందిన ముక్కెర ఐలయ్య (50సంవత్సరాలు) బద్దిపడగ గ్రామానికి చెందిన కట్టే రవి (55) దుద్దేడ గ్రామానికి చెందిన జక్కుల మమత (28సంవత్సరాలు) మరణించడం జరిగింది
కార్ డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మోటార్ సైకిల్ కు టక్కరి ఇచ్చినందున ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు మోటార్ సైకిల్ పై ఉన్న ఇద్దరు మరియు కారులో ఉన్న ఒక్కరు చనిపోవడం జరిగింది రాజగోపాలపేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

# బస్తీలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**



బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ లోన రాజ్ మొల్లాహ్ బస్తీలో తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నామని అక్కడున్న ప్రజలు తెలపడంతో. జలమండలి అధికారులు దృష్టికి తీసుకెళ్లి బస్తీలో ఉదయం వచ్చే నీళ్లు సరింగా రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి తెలియజేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ మహేందర్ రెడ్డి, బస్తివాసులు నర్సింగ్ రావు, ప్రమోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నాయకుడు పూదరి హరీష్ గౌడ్‌కు

# జర్నలిజం ఎంఫిల్‌లో గోల్డ్ మెడల్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:** మందమర్రి వాసి పరిశోధక విద్యార్థి పూదరి హరీష్ గౌడ్ జర్నలిజం శాఖలో ఎం ఫిల్ పరిశోధనకు గాను గోల్డ్ మెడల్ అందుకున్నారు. రవీంద్ర భారతి వేదికగా తెలుగు యూనివర్సిటీ నిర్వహించిన 16 వ స్నాతకోత్సవం లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా.తమిళసై సౌందరాజన్, తెలుగుయూనివర్సిటీ విసి ఆచార్య తంగెడ కిషన్ రావు మరియు రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ గారి చేతుల మీదుగా స్వర్ణ పథకం అందుకోవడం జరిగింది.



"కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజా సంబంధ ప్రచార ప్రభావం - తెలంగాణ రాష్ట్ర అధ్యయనం " అనే అంశం పై చేసిన పరిశోధనకు గాను ఎం ఫిల్ (2016-17 బ్యాచ్) పట్టా మరియు గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ విజేత, పరిశోధక విద్యార్థి హరీష్ గౌడ్ మాట్లాడుతూ పరిశోధనకు ప్రోత్సహించిన జర్నలిజం శాఖ ప్రొఫెసర్లకు, అలాగే వీసీ, రిజిస్ట్రార్ మరియు ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్

## 26వేల టీచర్ పోస్టులకు 5వేల భర్తీయేనా

## మండిపడ్డ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి28(వెలుతురు):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాట మారుస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందని బీసీ సంక్షే సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. మొత్తం 26 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా ఐదువేలు, పదివేల ఉద్యోగాలంటూ మోసపూరిత నాటకానికి తెరలేపుతున్నారని మండిపడ్డారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖలోని కొంత మంది అధికారుల మాటలు నమ్మి ప్రభుత్వం గుడ్డిగా ముందుకు వెళ్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే టెట్(ుఇు) నిర్వహించి, పూర్తి స్థాయిలో టీచర్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ నేత ప్రధానిగా ఉండి కూడా వెనకబడిన వర్గాలకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్ లు, సమాన వాటా కోసం దశాబ్దాలుగా పోరాటం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించ కుండా మోసం చేస్తుందని మండిపడ్డారు. అన్ని వర్గాలు ఆరాధించే రాముడిని తమ వాడు అన్నట్లు దేవుడిని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని, 60 శాతం బీసీలు పేదరికంలో మగ్గుతుంటే వికసిత భారత్ అంటూ ఊదరగొడుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు అన్ని రంగాల్లో సమాన వాటా, చట్టసభల్లో, విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్‌లు, కులగణన చేపడతామని అన్ని పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చాలని డిమాండ్ చేశారు.


# మా పొత్తు అధికారం కోసం కాదు.. రాష్ట్రాన్ని కాపాడేందుకే పొత్తు

**రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీని ప్రజలు తరిమికొట్టాలి**
**వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి ఎంతో కీలకం**
**వైసీపా దొంగలపై టీడీపీ-జనసేన శ్రేణులు పోరాడాలి**
**'తెలుగు జన విజయకేతనం' ఉమ్మడి సభలో చంద్రబాబు**
**అన్ని వర్గాలను జగన్ మోసం చేశారు**
**సిద్ధం అంటున్న జగన్ కు యుద్ధం ఇద్దాం**
**ఐదుగురు రెడ్ల కోసం తిప్పలు పడుతున్న 5 కోట్ల ప్రజలు**
**జనసేనాధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు**

**అమరావతి,ఫిబ్రవరి28(వెలుతురు):** వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసమే టీడీపీ–జనసేన పార్టీలు కలిశాయని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన ఆ పార్టీని ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి ఎంతో కీలకమని, వైసీపా దొంగలపై టీడీపీ–జనసేన శ్రేణులు పోరాడాలని సూచించారు. తాడేపల్లిగూడెంలో నిర్వహించిన 'తెలుగు జన విజయకేతనం' ఉమ్మడి సభలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిగూడెం సభ చరిత్ర తిరగరాసే సభ అని చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం జరుగుతున్న మొదటి ఎన్నికల ప్రచార సభ ఇదేనన్నారు. అహంకారంతో రాష్ట్రాన్ని చేసిన వారిని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి కీలకమని అందుకే రెండు పార్టీలు కలిసి బరిలో దిగబోతున్నాయన్నారు. రెండు పార్టీలు కలిసింది రాష్ట్ర ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు కోసమన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టడానికే తాను, పవన్ చేతులు కలిపామని చంద్రబాబు అన్నారు. ఈ రోజు టీడీపీ, జనసేనల పొత్తు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసమేనని అన్నారు. రాష్ట్రంలో ఒక వ్యక్తి అహంకారన్ని చూస్తూ ఉండలేమన్నారు. అందుకే ఈ పొత్తు ప్రజలు కోరుకున్న పొత్తు అన్నారు. 2029కి విజన్ డ్యాక్యుమెంటు తయారు చేశామని చంద్రబాబు అన్నారు. హైదరాబాద్ కంటే మిన్నగా రాజధాని ఉండాలని అమరావతికి రూపకల్పన చేశామన్నారు. పోలవరం ద్వారా ప్రతి ఎకరాలకు నీళ్లుచ్చే సంకల్పంతో ముందుకెళ్లామన్నారు. కానీ రాష్ట్రంలో ఇప్పుడు సైకో పాలన ఉందన్నారు. ఏ సీఎం అయినా అభివృద్ధి పనులతో పాలన సాగిస్తారు కానీ.. జగన్ సీఎం అయ్యాక అరాచకాలతో పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేశారని చంద్రబాబు అన్నారు. వైసీపీ వేధింపులు తట్టుకోలేక క్రికెటర్ హనుమ విహారీ పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. సొంత చెల్లి మరో పార్టీలో చేరితో సోషల్ మీడియాలో వేధించారన్నారు. జగన్ మానసిక స్థితికి ఈ ఘటనలే నిదర్శనమని, అందుకే వైసీపీని చిత్తుగా ఓడించి సైకో నుంచి రాష్ట్రాన్ని విముక్తి కల్పించాలన్నారు. జగన్ గతంలో 25 ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామన్నారు? తెచ్చారా..? అని చంద్రబాబు ప్రశ్నించారు. కుప్పం ప్రాంతానికి నీళ్ల పేరిట జగన్ నాటకాలు వేశారన్నారు. ఒక్క రోజుల్లోనే అంతా సర్దుకొని పోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీ వస్తుందన్నారు. జగన్ పాలన ఒక అట్టర్ ఫ్లాప్ సినిమా.. అలాంటి సినిమాకి సీక్వేల్ ఉంటుందా అని ప్రశ్నించారు. టీడీపీ , జనసేన కూటమి సూపర్ హిట్.. వైసీపీ




గుండాలకు తమ సినిమా చూపిస్తామన్నారు. వైనాట్ 175కాదు.. వై నాట్ పులివెందుల అని చంద్రబాబు అన్నారు. అన్ని వర్గాలను జగన్ మోసం చేశారని పవన్ కళ్యాణ్ అన్నారు. సిద్ధం అంటున్న జగన్‌కు యుద్ధం ఇద్దామని అన్నారు. రాష్ట్రంలో ఐదుగురు రెడ్ల కోసం 5 కోట్ల ప్రజలు తిప్పలు పడుతున్నారు. టీడీపీ–జనసేన కలిస్తేనే ప్రజల భవిష్యత్తు బాగుంటుందని పొత్తు పెట్టుకున్నామని పవన్ అన్నారు. "పర్వతం ఎవరికీ వంగి సలా చేయదు. గొంతు ఎత్తితే ఒక దేశపు జెండాకు ఉన్నంత పొగరు ఉంటుంది.. మన విజయానికి స్ఫూర్తి జెండా.. అందుకే జెండా పేరుతో సభను ఏర్పాటు చేశాం" అని అన్నారు. ఏపీలో రోడ్లపై వెళ్లాలంటే రోజులు గడిచిపోయే పరిస్థితి వచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. ఐదుగురు రెడ్ల కోసం 5 కోట్ల ప్రజలు తిప్పలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో అయినా ఈ ఐదుగురే పంచాయతీ చేస్తున్నారన్నారు. మిగతా ఏ నాయకులకు ఎలాంటి హక్కులులేవన్నారు. వైసీపీ గుండాలు టీడీపీ, జనసేన నాయకులను ఇబ్బంది పెడితే మక్కెలు విరగొట్టి మంచాన పడుకోపెడతామని హెచ్చరించారు. సీఎం జగన్ మూడు రాజధానులని చెప్పి వాటి అడ్రస్సె లేకుండా చేశారని రఘురామరాజు అన్నారు. దుర్మార్గ పాలనను అంతం చేసేందుకు చంద్రబాబు, పవన్ లు కృష్ణార్జునుల్లా కలిశారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని డ్రగ్స్ కు రాజధానిని చేశారని ఆయన దుయ్యబట్టారు. కొణతల రామకృష్ణ మాట్లాడుతూ టీడీపీ–జనసేనల పొత్తు చారిత్రక అవసరమన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చంద్రబాబు, పవన్ విజయఢంకా మోగిస్తారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి అందరూ కలిసి పని చేయాలన్నారు. రాష్ట్రంలో దోపిడీ పాలనను అంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## దేశం దీర్ఘకాలిక ప్రయోజనాలే బీజేపీ లక్ష్యం

**కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(వెలుతురు):** దేశం దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కట్టుబడి ప్రణాళికలు రూపొందించడం మా ప్రభుత్వం లక్ష్యం.. దేశ నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం.. బీజేపీ.. నాన్ బీజేపీ ప్రభుత్వాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి అని సూచించారు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. విశాఖలో క్లస్టర్ ప్రవాస్ యోజనలో భాగంగా జరిగిన మేధావుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ద్రవ్య లోటుతో ప్రపంచంలో అనేక దేశాలు అతలాకుతలం అవుతుంటే కరెంట్ డెఫ్ షీట్ లేని దేశంగా భారత్ అవిర్భవించింది.. ఖతార్ లో గూఢ చర్యం కేసులో చిక్కుకుని శిక్ష అనుభవిస్తున్న భారత మాజీ నేవీ అధికారులను సురక్షితంగా స్వదేశానికి రప్పించిన దౌత్య నీతి.. ప్రధాని కారణంగా సాధ్యం అయ్యిందన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న వేలాది మంది విద్యార్థులను స్వదేశానికి తెచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు.కేవలం రాజకీయాల కోసమే భారతీయ జనతాపార్టీ లేదు, దేశాన్ని ప్రపంచ అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తోందన్నారు రాజ్‌నాథ్.. ట్రిపుల్ తలాక్, సివిల్ కామన్ కోడ్, అయోధ్య రామాలయం, ఆర్టికల్ 377 ద్వారా కాశ్మీర్ లో స్వేచ్ఛా వాయువులు లాంటి సాహసోపేత నిర్ణయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇక, 2027 నాటికి ప్రపంచంలోనే భారత్ మూడో ఆర్థిక శక్తిగా నిలబడడంలో ఎలాంటి సందేహం లేదన్న ఆయన.. 2047 నాటికి ప్రపంచ ఆర్థిక శక్తిగా అవతరించేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం అన్నారు. UPI లావాదేవీల్లో భారత్ ప్రపంచంలో నెంబర్ 1గా ఉంది.. ఎన్నికలు, ప్రభుత్వం ఏర్పాటు కోసం పని చేస్తున్న ప్రభుత్వం బీజేపేది.. రాబోయే ఐదు ఏడేళ్ల కాలంలో ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు కాబోతున్నాయన్నారు. భారతీయ జనతా పార్టీ మతత్వ పార్టీ కాదు.. నికార్సైన సెక్యులర్ పార్టీగా ప్రపంచం గుర్తించిందన్నారు రాజ్‌నాథ్.. సౌత్, నార్త్ ఇండియా పేరుతో విభజన కోసం రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు.. భాష, ప్రాంతీయ వాదం పేరుతో సమగ్రతకు నష్టం కలిగించే చర్యలు అడ్డుకోవాలని సూచించారు. ఇక, ఆంధ్రప్రదేశ్ లో BJP ఓట్ బ్యాంక్ పెరిగింది.. బీజేపీ ఒకరోజు అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. బీజేపీ ఉత్తరాది పార్టీ గనుక దక్షిణాదిలో పనేంటాని అడుగు తున్నారు. హిందీ మాట్లాడని రాష్ట్రాలలోనూ మేం అధికారంలో ఉన్నామని తెలిపారు. అనేక రాష్ట్రాలలో సెకండ్ ప్లేస్ బీజేపీదే.. కుటుంబ పాలన, అవినీతికి కాంగ్రెస్ పార్టీ అమ్మ లాంటిదని ఫైర్ అయ్యారు.

## నకిలీవి గుర్తించండి




ప్రతి రోజూ ఏదో ఒక అవసరం కోసం ఎన్నో వెబ్ సైట్స్ వాడాల్సి వస్తుంది. ప్రస్తుతం నకిలీ వెబ్ సైట్స్ ఎక్కువైపోయాయి. వాటివల్ల యూజర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మరి దీనికి సొల్యూషన్ ఏంటి నకిలీ వెబ్ సైట్ లను కనిపెట్టడమే.

- వెబ్ సైట్ ఓపెన్ చేయాలంటే.. ముందుగా ఆ వెబ్ సైట్‌కి సంబంధించిన అడ్రస్ డొమైన్ నేమ్ ఇవ్వాలి. వెబ్ సైట్ పేరు చివర్లో.. com, org, in, edu లాంటివి ఎక్కువగా కనిపిస్తుంటాయి. అయితే నకిలీ వెబ్‌సైట్‌ల డొమైన్ పేర్లు అలాకాకుండా తప్పుగా ఉంటాయి.
- వెబ్ సైట్ పేరులో URL ఉంటే కచ్చితంగా దానికి ముందు http ఉంటుంది. అలా ఉంటే అది ఒరిజినల్ వెబ్ సైట్. అలాలేదంటే నకిలీ.
- వెబ్ సైట్ ఓపెన్ చేసిన వెంటనే మరో వెబ్ సైట్‌కి రీ డైరెక్ట్ అవుతుంటే కచ్చితంగా అది నకిలీ వెబ్ సైట్.
- ఒరిజినల్ వెబ్ సైట్స్‌లో about us, contact పేజీలు కనిపిస్తాయి. నకిలీ వెబ్ సైట్ లలో ఆ వివరాలు ఉండవు.
- అంతేకాకుండా web of trust అనే వెబ్ సైట్ వాడి నకిలీ వెబ్ సైట్‌లను గుర్తించొచ్చు.
- గూగుల్ క్రోమ్ బ్రౌజర్ కు ఈ వెబ్ సైట్ యాడ్ చేసుకోవాలి. ఏదైనా ఒక వెబ్ సైట్ ఓపెన్ చేస్తే దానిపై గ్రీన్ కనిపిస్తే ఒరిజినల్, రెడ్ మార్క్ ఉంటే నకిలీ వెబ్ సైట్.
- అనుమానాస్పద లింకులు, ఫోన్ నెంబర్లతో వచ్చే మెసేజ్ ల గురించి కంప్లయింట్ చేసేందుకు తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్ సీఎస్ బీ) 8712672222 వాట్సాప్ నెంబర్ అందుబాటులో ఉంచింది. అలాంటి లింక్స్ ఏవైనా వస్తే వాటిని ఈ నెంబర్‌కు పంపిస్తే వాటిని పరిశీలిస్తుంది.

## రోజుకు 80 సార్లు



ఇవ్వాళరేపు ఎక్కువమంది చేతిలో స్మార్ట్ ఫోన్ లేని క్షణాన్ని ఊహించుకోవడం కష్టమే. అంతలా అలవాటు పడిపోయారు జనం. ఫోన్‌తో అవసరం ఉన్నా, లేకపోయినా దాన్ని మాత్రం వదలట్లేదు. అయితే, 'గ్లోబల్ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ ఫర్మ్' స్మార్ట్ ఫోన్‌వాడకంపై చేసిన సర్వేలో కొన్ని ఆసక్తికర విషయాలు తెలిశాయి.

- దాదాపు 50 శాతం మంది ఫోన్ చేతిలోకి తీసుకుంటున్నాం అనే విషయం తెలియకుండానే తీసుకుంటున్నారట.
- స్మార్ట్ ఫోన్ యూజర్లు రోజులో 70 నుంచి 80 సార్లు ఫోన్ చేతిలోకి తీసుకుంటున్నారు.
- 50శాతం మంది ఎందుకు ఫోన్ ఓపెన్ చేస్తున్నారో కూడా తెలియకుండానే ఓపెన్ చేస్తున్నారు.
- 45 నుంచి 50 శాతం మందికి మాత్రం తాము ఫోన్ ను ఎందుకు వాడుతున్నారో క్లారిటీ ఉంది.
- మనదేశంలో 50 నుంచి 55 శాతం స్మార్ట్ ఫోన్ యూజర్లు యాప్స్ వాడుతున్నారు. వాటిలో వీడియో స్ట్రీమింగ్, షాపింగ్, ట్రావెల్, జాబ్స్‌కు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయి.
- టెక్నాలజీలో వస్తున్న మార్పుల వల్ల స్మార్ట్‌ఫోన్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకం పెరిగింది. అందువల్ల యూజర్లు ఫోన్‌తో ఉండే టైం మరింత పెరిగే అవకాశం ఉంది' అంటున్నారు.

TECHNOLOGY

## చాట్ జీపీటీకి పోటీగా 'కృత్రిమ ఏఐ'...




ప్రస్తుతం అంతా కృత్రిమ మేధ(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ట్రెండ్ నడుస్తోంది. ఒక పక్క ఓపెన్ ఏఐ చాట్ జీపీటీ, మరోపక్క గూగుల్ జెమినీ పోటా పోటీగా పనిచేస్తున్నాయి. అనేక రకాల ఏఐ టూల్స్ ను తీసుకొస్తూ వినియోగదారులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తున్నాయి. అన్ని రంగాల్లో దీని వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో ఓలా నుంచి ఓ కీలక అప్ డేట్ వచ్చింది. కృత్రిమ్ ఏఐ పేరుతో ఓ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఇంటర్ ఫేస్ తీసుకొచ్చినట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని ఓలా సీఈఓ భవిష్ అగర్వాల్ తన సోషల్ మీడియాలో వేదిక అయిన ఎక్స్ లో పేర్కొన్నారు. వాస్తవానికి 2023 డిసెంబర్లోనే ఈ కృత్రిమ్ ఏఐ మోడల్ గురించి ఆయన వివరించారు. లార్జ్ లాంగ్వేజ్ మోడల్(ఎల్ఎల్ఎం)గా ఇది రానుందని హింట్ ఇచ్చారు. ఆ విధంగా ఇప్పుడు దీనిని కృత్రిమ్ ఏఐ చాట్ బోట్‌గా ఆవిష్కరించారు. ఇది ఇండియన్ ఆరిజన్ ఎల్ఎల్ఎం అని పేర్కొన్నారు. అంతేకాక ఈ చాట్ బాట్ పబ్లిక్ వినియోగానికి అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించారు. ఇది ఓపెన్ ఏఐ చాట్ జీపీటీ, గూగుల్ జెమీనీలకు గట్టి పోటీనిచ్చే అవకాశం ఉంది.

### ఏయే భాషల్లో అంటే..

కృత్రిమ్ ఏఐ రెండు వెర్షన్లలో వస్తుంది. కృత్రిమ్, కృత్రిమ్ ప్రో. కృత్రిమ్ వెర్షన్ 22 భారతీయ భాషలను అర్థం చేసుకోగలదు. హిందీ, తమిళ్, బెంగాలి, మరాఠీ, కన్నడ, గుజరాతి, హింగ్లిష్, స్టాండర్డ్ ఇంగ్లిష్ వంటివి లిస్ట్ లో ఉన్నాయి. ప్రస్తుతం వినియోగదారులు భారతీయ ఫోన్ నంబర్‌ని ఉపయోగించి సైన్ అప్ చేయవలసి ఉంది. ముందుగా chat.olakrutrim.com వెబ్‌సైట్‌కి వెళ్లి, మీ ఫోన్ నంబర్‌ని ఉపయోగించి సేవ కోసం సైన్ అప్ చేయండి. మీ ఫోన్ నంబర్ నుంచి ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి. ఆ తర్వాత మీరు ఉపయోగించాలనుకుంటున్న భాషను ఎంచుకోండి. ఆ తర్వాత మీరు అడగాలనుకుంటున్న ప్రశ్నను చాట్ బాట్ ను అడగొచ్చు. దానికి సమాధానాలు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నుంచి వస్తాయి.

ఈ కృత్రిమ్ వెబ్ సైట్ ఓపెన్ ఏఐ చాట్ జీపీటీ, జెమినీ లను పోలి ఉంటుంది. మీరు అడిగిన ప్రశ్నకు రెస్పాన్స్ వచ్చిన తర్వాత మీరు దానిపై కామెంట్ చేయొచ్చు. లైక్ లేదా డిస్ లైక్ చేయొచ్చు. వినియోగదారుడు సంతృప్తి చెందలేదని కృత్రిమ్ గ్రహించి తన రెస్పాన్స్‌ను రిక్రియేట్ చేసుకుంటుందని కంపెనీ ప్రకటించింది. వెబ్ సైట్ ఎడమ చేతి వైపునా చాట్ బాట్ తో మాట్లడినదంతా రికార్డు అయ్యి ఉంటుంది. ఈ హిస్టరీని డిలీట్ చేసే ఆప్షన్ ప్రస్తుతానికి లేదు.

### ఉపయోగాలు ఏంటి..

ఈ కృత్రిమ్ ఏఐ ద్వారా కోడ్లు రాయొచ్చు, ఫుడ్ రెసిపీలను పొందొచ్చు, ఆర్టికల్స్ పొందొచ్చు, ట్రావెల్ ప్లానింగ్ వంటివి సులభంగా పొందొచ్చు. గుర్తుంచుకోవాల్సిన ఒక విషయం ఏమిటంటే, కృత్రిమ మేధ ఇప్పటికీ బీటా వెర్షన్ మాత్రమే అందుబాటులో ఉంది. కాబట్టి సెప్టెంబర్ 2021 తర్వాత సమాచారానికి పరిమితం చేసింది. కాబట్టి మీరు వాస్తవాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాల్సి ఉంటుంది.

## వాట్సాప్ లేకుండా లొకేషన్ షేర్?

తెలియని ప్రాంతాలకు మొదటిసారి వెళ్తుంటే లొకేషన్ షేర్ చేయమని' అక్కడున్న వాళ్లని అడగడం సహజం. వాట్సాప్ లేదా వేరే లొకేషన్ షేరింగ్ యాప్‌ల నుంచి లొకేషన్ పంపిస్తారు అవతలి వాళ్లు. అయితే, ఇప్పుడు అవి కూడా అవసరం లేదు. గూగుల్ ఉంటే చాలు వెళ్లాల్సిన రూట్, షార్ట్ కట్‌లతో సహా చెప్పే కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. రూట్ మ్యాప్‌పై రియల్ టైం లొకేషన్ షేరింగ్ వాడాలంటే వాట్సాప్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు ఇప్పుడు. గూగుల్ మ్యాప్స్ యాప్ ఉంటే చాలు.

- యాప్‌లో లాగిన్ అయ్యి, ప్రొఫైల్ లింక్ అకౌంట్‌పై క్లిక్ చేయాలి.
- అందులో లొకేషన్ షేరింగ్ ఆప్షన్ సెలక్ట్ చేయాలి.
- స్క్రీన్‌పై కనిపిస్తున్న న్యూ షేర్ పై క్లిక్ చేసి టైం సెట్ చేయొచ్చు.
- లేదంటే 'అంటిల్ యు టర్న్ దిస్ ఆఫ్' ఆప్షన్ సెలక్ట్ చేసి కాంటాక్ట్ ఎంచుకుని ఎస్సెమ్మెస్ మెసేజ్ పంపాలి.

వంటచేయడం రాదనే బెంగ అవసరం లేదుబంధువులొచ్చినా భయం వద్దుపిల్లలకు రోజూ వెరైటీ వంటకాల విందుఆన్ లైన్ లో వెలిసిన కిచెన్లుఫుడ్ బిజినెస్‌లో దూసుకుపోతున్న మహిళలు మనకు ఎన్నో పండుగలున్నాయి. పండుగల రోజు మనం ఏం చేస్తాం ? కేవలం పూజలు, వ్రతాలతోనే సరిపెడ తామా? పండుగలనేవి.. రకరకాల పిండివంటలు, రుచికరమైన ఆహార పదార్థాలను తయారుచేసుకుని కడుపారా ఆరగించి ఆనందించే సందర్భాలు. ఆ రోజుల్లో పేద, ధనిక తేడాలేకండా అందరి ఇంటి వంటగదులూ హడావుడిగా ఉంటాయి. గిన్నెలు, గరిటెల శబ్దాలు వినసొంపుగా చెవులను చేరుతుంటాయి. మరి ఇంకెందుకు ఆలస్యం... వెంటనే లాగిన్ అవ్వండి... నోరూరించే వంటలను చూసి నేర్చుకోండి.





# విభిన్న రుచుల లోగిళ్లు...
# ఆన్‌లైన్ వంటిళ్లు

ఇలాంటి సందర్భాల్లో కొత్తగా ఏం వంటలు చేయవచ్చు? కుటుంబ సభ్యులకు కొత్త రుచులను ఏ రకంగా అందించాలి? ఇవి సాధారణంగా ప్రతి మహిళకీ, ప్రతి గృహిణికీ ఎదురయ్యే సందేహాలు. అయితే మీ కోసమే ఈ ఆర్టికల్. చదవండి. ఆన్‌లైన్ వంట ఇళ్లలో లాగిన్ అవ్వండి. పెద్ద పెద్ద చదువులు చదివి కూడా ఆన్ లైన్ కిచెన్‌ని ప్రారంభించి, వంటలు, చెఫ్‌ల సమాచారాన్ని సృజనాత్మకంగా అందించి, తమ ప్రొడక్ట్‌కి బ్రాండ్ వేల్యూ పెంచుకుంటున్నారు. పాతకాలం అమ్మమ్మలు, బామ్మల కాలం నాటి పిండివంటల నుంచి నేటి తరం ఆధునిక యువత ఇష్టపడే ఫాస్ట్ ఫుడ్ వరకూ అన్ని రకాల సమాచారం ఒక్క క్లిక్‌లో లభ్యం.

**అర్చనాస్ కిచెన్:**

అర్చన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, యోగా టీచర్. కొద్ది కాలానికి వివాహం, తల్లిగా కొత్త బాధ్యతలు. అంతటితో



ఆగలేదు. మరో కొత్త విభిన్న పాత్రకు సిద్ధమయ్యారు అర్చన. అలా మొదలైంది... అర్చనాస్ కిచెన్. ఆధునిక జీవనశైలి మన ఆరోగ్యంపై ఎంతో ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తోందనేది కాదనలేని సత్యం. దీనిలో ముఖ్యమైనది ఫాస్ట్ ఫుడ్స్. అందుకే అర్చన దీనిపైనే దృష్టిపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫాస్ట్ ఫుడ్స్ రెసిపీలకి పోషక విలువలను జోడించి తన వెబ్ సైట్లో పోస్ట్ చేయసాగారు. అంతే కాదు... వివిధ సందర్భాలకు తగిన రెసిపీలు, సీజనల్ వంటలు... మరెన్నో రకాలు అర్చనాస్ కిచెన్ లో ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి.



**సుబ్బూస్ కిచెన్:**

దక్షిణ భారత వంటల ప్రత్యేకం "సుబ్బూస్ కిచెన్". దక్షిణ భారత ఆహార పదార్థాలకు ఎంతో పురాతన ప్రాశస్త్యం ఉన్నవి. ఆ సంప్రదాయ వంటకాలను తన సైట్ లో ఉంచారు సుబ్బు. "ఇవన్నీ నేను మా అమ్మ నుంచి నేర్చుకున్నా" అని గర్వంగా చెబుతారు ఆమె. చాలామందికి వంట చేయడం అంటే ఇష్టం ఉండదు. అలాంటివారికి దానిపై ఆసక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఈ బ్లాగ్ ప్రారంభించారు. వంట అంటే బ్రహ్మవిద్యేమీ కాదు... ఇష్టంతో చేస్తే ఎంతో ఆనందంగా, సులభంగా నచ్చిన వంటకాన్ని వండివార్చేయొచ్చు. దానికి కావలసినదంతా సుబ్బూస్ కిచెన్ లో చూడవచ్చు.

**మంజులాస్ కిచెన్:**

జైనుల సిద్ధాంతం... "లివ్ అండ్ లెట్ లివ్" (బ్రతకండి, బ్రతకనివ్వండి). ఇదే మంజులాస్ కిచెన్‌ని నడిపించే మూలసూత్రం. కూరలు అందంగా కనబడేందుకు ఫ్లేవర్లను కలిపే బదులు... రుచి పెంచేందుకు కొద్ది మొత్తంలో మసాలా దినుసులు, సుగంధ దినుసులు కలపడం ఉత్తమం. పైగా ఇది పురాతన కాలం నుంచీ వస్తున్న అలవాటు. ఈ రకంగా సహజసిద్ధమైన పద్ధతుల్లో తయారయ్యే పదార్థాల వివరాలెన్నో మనం ఈ సైట్ ని బ్రౌజ్ చేస్తుంటే తెలుసుకోవచ్చు. ఇక్కడున్న వీడియోలు, ట్యుటోరియల్స్ చూసి ఎవరైనా... చాలా సులభంగా రుచికరమైన పదార్థాలు తయారుచేయవచ్చు.

**బేకర్ ఇన్ డిస్గైజ్:**

బేకింగ్... ఇదొక ఆర్ట్. మన చుట్టూ ఎన్నో బేకరీలు ఉంటాయి... కానీ అన్నింట్లో ఐటమ్స్ రుచిగా ఉండవు కదా. అందుకే బేకింగ్ ఈజ్ యాన్ ఆర్ట్. ఆ ఆర్ట్‌లో ప్రత్యేకత సాధించింది శర్వాణి. ఏ పదార్థాన్ని ఎంత పాళ్లలో కలపాలి, ఏ టెంపరేచర్ వద్ద ఎంతసేపు ఒవెన్‌లో ఉంచాలి... ఇవన్నీ ఒకరు చెబితే వచ్చేవి కాదు అంటారు శర్వాణి. చేస్తున్న పనిపై ఆసక్తి, అభిరుచి ఉన్నప్పుడే ఫలితం కూడా గొప్పగా ఉంటుందనేది ఆమె నమ్మకం. ఈ నమ్మకమే ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టింది. బేకర్ ఇన్ డిస్గైజ్‌లో మీరు శర్వాణి సొంత రెసిపీలతో పాటు మరెన్నో రెసిపీల గురించి తెలుసుకోవచ్చు.

**శైలూస్ ఫుడ్:**

ఫుడ్ బ్లాగుల్లో ప్రముఖమైన వాటిలో శైలూస్ ఫుడ్ ఒకటి. ఇలా ఎందుకంటున్నామో తెలియాలంటే ఓసారి మీ కంప్యూటర్లో "శైలూస్ ఫుడ్" ఓపెన్ చేయండి. కంప్యూటర్ స్క్రీన్ పై ఫొటోలు చూస్తుంటేనే మనకు నోరూరుతుంది. అంత అందంగా ఉంటాయి శైలూస్ కిచెన్ లో సిద్ధమైన ఆహారపదార్థాలు. ఈ బ్లాగ్ లో భారత్ లోని అన్ని ప్రాంతాల ఫుడ్ ఐటమ్స్ వివరాలు ఉంటాయి. ముఖ్యంగా ఆంధ్రా రెసిపీలకు ఇది ప్రత్యేకమని చెప్పుకోవచ్చు.

**షో మి ద కర్రీ:**

వంట ఎలా చేయాలి అనేది తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వంట ఎలా చేయకూడదు అనేది తెలుసుకోవడం అంతకన్నా ముఖ్యం. హేతల్, అనూజ... వీరిద్దరూ తమ పిల్లలకి, కుటుంబానికి చాలా సంవత్సరాలు ఆహారం వండిపెట్టారు. ఎవరికైనా సర్వసాధారణం... అప్పుడప్పుడూ రుచి కొద్దిగా అటూఇటూ అవ్వడం. దీనికి వీరిద్దరూ అతీతులేమీ కాదు. అలా వారి కుటుంబం, పిల్లలూ నిత్యం ఇస్తున్న ఫీడ్ బ్యాక్ వారిలో ఓ కొత్త ఆలోచన రేకెత్తించింది. ఎందుకు ఓ వెబ్ సైట్ ప్రారంభించకూడదు అని. అంతే... దక్షిణ భారత వంటల రెసిపీలతో సైట్ సిద్ధం చేశారు. ఇందులో కేవలం వారి రెసిపీలే కాదు... వంట చేస్తున్న సమయంలో మీ అనుభవాలు, అభిప్రాయాలు ఇతరులతో పంచుకోవచ్చు. అలాగే మీ కొత్త వంటలు, ఫెయిలైన రెసిపీలు... తద్వారా కలిగిన అనుభవాలను సరదాగా వీడియోలు, పాడ్ కాస్ట్‌ల రూపంలో పోస్ట్ చేయవచ్చు.

**మై డైవర్సిటీ కిచెన్:**

ఇది కేవలం ఓ రెసిపీ బ్లాగ్ మాత్రమే కాదు... అపర్ణ జీవితం. అపర్ణకి ఓ ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. అదేమిటంటే... రకరకాల ఆహార పదార్థాలను తయారుచేసి, వాటిని తన సొంత కెమెరాతో ఫొటోలు తీసుకుని చూసి మురిసిపోయేది. ఆ ఆసక్తే ఈరోజు "మై డైవర్సిటీ కిచెన్"లో విస్తృత ఫొటో లైబ్రరీ ఏర్పాటుని సులభం చేసింది. ఈ బ్లాగ్‌కి ఉన్న మరో ప్రత్యేకత... ఇందులో ఉన్నవన్నీ వెజిటేరియన్ రెసిపీలు మాత్రమే. బియ్యం, కూరలు, పప్పులు, కొబ్బరి... ఇలా సాధారణంగా ఇంట్లో లభించేవాటితోనే విభిన్న రుచులను సిద్ధం చేసే మెళకువలు ఎన్నో ఈ బ్లాగ్ లో లభ్యమవుతాయి. కేవలం భోజన సంబంధ పదార్థాలే కాదు... వెనిలా వంటి వివిధ ఫ్లేవర్ల ఐస్ క్రీమ్, చాక్లెట్ తయారీ వంటివి కూడా "మై డైవర్సిటీ కిచెన్" మనకు నేర్పిస్తుంది.

**ఎడిబుల్ గార్డెన్:**

నాగ్స్... ఈమె కేరళ, హైదరాబాద్, ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరాల్లో వివిధ ఫుల్ టైమ్, పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూ... పెళ్లి, భర్త, పిల్లలు... ఇవే జీవితంగా గడిపేవారు. అయితే ఇది ఆమెకు సంతృప్తి నివ్వలేదు. ఇంకా ఏదో ప్రత్యేకంగా చేయాలని నిరంతరం తపనపడేవారు. ఆ తపన నుంచి పుట్టినదే "ఎడిబుల్ గార్డెన్". ఆన్ లైన్ లో విహరించే మహిళల్లో ఈ బ్లాగ్ పేరు తెలియనివారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో! తన కేరళ, తమిళనాడు వంటకాలకు, విదేశీ రెసిపీలను జతచేసి అందించడమే ఈ గార్డెన్ ప్రత్యేకత. కొత్త కొత్త వంటకాలను ఎలా తయారుచేయాలనేదానిపైనే నాగ్స్ దృష్టి. అందుకే ఈ బ్లాక్ మిగిలిన వాటికంటే భిన్నంగా ఉంటుంది.

**నిషా మధులిక:**

నిషా వివరించే వంటకాలను మనం కూడా చాలా సులభంగా మన ఇళ్లలో తయారుచేసుకోవచ్చు. భారత దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధిచెందిన వంటలను అందించడమే ఈ వెబ్ సైట్ ప్రత్యేకత. మొదట్లో కేవలం రెసిపీలకు సంబంధించిన ఆర్టికల్స్ మాత్రమే ఈ సైట్ లో ఉండేవి. క్రమంగా వీడియో ట్యుటోరియల్స్ కూడా పోస్ట్ చేయసాగారు. ఈ వీడియోలు, రెసిపీలు అన్నీ హిందీభాషలో ఉండటం ఈ సైట్ ప్రాచుర్యానికి మరింత దోహదపడింది.



## 100 వంటలు చేస్తుంది!

బెంగళూరుకి చెందిన మెకానికల్ చెఫ్ ఘుమఘుమలాడే భారతీయ వంటకాలు చేస్తుంది. సుమారుగా 100 వంటలను అవలీలగా చేసి పెడుతుంది. ఇందులో ఉండే సూచనలను పాటిస్తూ రుచికరమైన వంటకాలను మనకు రుచి చూపిస్తుంది.

వంట వండాలంటే పెద్ద ప్రహసనమే చేయాలి. కొన్నిసార్లు ఉప్పు, కారాలు ఎక్కువైతే.. కొన్నిసార్లు ఏ రుచిపచి ఉండవు. అన్నీ కుదిరినప్పుడు మాత్రం అవురావురుమంటూ లాగించేస్తాం. అలా రోజూ లొట్టలేసుకుంటూ తినడానికి



ఓ రోబో వంట చేయబోతున్నది. మనకు కావాల్సిన వంటకాలకు సంబంధించిన పదార్థాలను ఈ రోబో పైన ఉండే బాక్సుల్లో నింపాల్సి ఉంటుంది. అది వంటకాలకు కావాల్సినంత మోతాదులో తీసుకొని వంట పూర్తి చేస్తుంది. ముందుగా మనకు కావాల్సిన వంటకమేదో దీనికి అనుసంధానమై ఉన్న కంప్యూటర్ సహాయంతో దానికి అసైన్ చేయాలి. దీన్ని బెంగళూరుకి చెందిన సోహన్ సుజే కార్లోస్, అర్పిత్ శర్మ అనే ఇద్దరు తయారుచేశారు. ఇందులో సోహన్ మెషీన్ లెర్నింగ్ రీసెర్చర్, అర్పిత్ ఎయిరోస్పేస్ ఇంజినీర్. వీళ్లిద్దరూ కలిసి ఎంతో శ్రమపడి దీన్ని తయారు చేశారు.

అయితే ఇంకా గ్రైండింగ్, ప్రెషర్ కుక్కింగ్‌లాంటివి ఈ రోబోకు పెద్దగా చేయడం రాదు. ఇప్పటిదాకా ఉప్మా, చోలే మసాలా, మటర్ పన్నీర్, దాల్ తడ్ఖా.. ఇలాంటి వందకు పైగా వంటకాలను ఇది చేయగలదు. వంటరాని అమ్మాయిలకు, బ్రహ్మచారులకు ఇదో పెద్ద వరమే అని చెప్పొచ్చు. ఇది ఇంకా ప్రయోగదశలోనే ఉంది. అతి త్వరలోనే దీన్ని మార్కెట్‌లోకి విడుదల చేయనున్నారు.

## పెండలంతో వంటలు


దుంప జాతికి చెందిన పెండలం వాడకం ఆహార పదార్థాల్లో తక్కువే. విలువైన పోషకాలున్న ఈ దుంపలతో చేసే విభిన్నమైన వంటలు మంచి రుచినే కాదు, శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయి. కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, విటమిన్లు, పొటాషియం, పీచు వంటి పోషకాలు వీటిలో సమృద్ధిగా లభిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్లు అధికంగా ఉంటాయి. మహిళల్లో ఈజెన్ స్థాయిల్ని పెంచేందుకు దోహదపడతాయి. పెండలం ఆకులను నీటిలో మరగబెట్టి తాగితే విరేచనాలు, తలనొప్పి, తిమ్మిర్లు తగ్గుముఖం పడతాయి. చేదు తగ్గడానికి పెండలం ఆకుల రసంలో కాస్త తేనె వేసుకుని తాగితే శరీరం తక్షణం శక్తిని పుంజుకుంటుంది. పెండలంతో పలురకాల కూరలు, చట్నీలు, గ్రేవీలు, కెబాబ్‌లు, పులుసు, చిప్స్ వంటివి చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో దీన్ని 'తెల్లకంద'గా వ్యవహరిస్తారు.

### చిప్స్



పెండలం 1 కేజీ
కారం 1/2 కప్పు
పుట్నాల పప్పు 1 కప్పు
వేరుశెనగ పప్పు 1 కప్పు
కరివేపాకు కాస్త
నూనె 250 గ్రా.
ఉప్పు 5 చెంచాలు
జీలకర్ర 2 చెంచాలు

పెండలం దుంపలపై చెక్కు తీసి ఉప్పు రాసి కాసేపు ఎండలో పెట్టాలి. నీరంతా ఇగిరిపోయాక దుంప ముక్కలను సన్నగా తరగాలి. బాణలిలో నూనె కాగాక వేరుశెనగ పప్పు, పుట్నాల పప్పు, జీలకర్ర, పెండలం ముక్కలను దోరగా వేయించాలి. చివరగా ఉప్పు, కారం కలపాలి. ఈ చిప్స్‌ను సాయంత్రం వేళ స్నాక్స్‌గా తినొచ్చు.



### పులుసు

పెండలం ముక్కలు 5 కప్పులు
చింతపండు రసం 8 కప్పులు
కొత్తిమీర కొంచెం
నువ్వుల పొడి 1/2 కప్పు
కరివేపాకు కొంచెం
కొబ్బరి కోరు 1/2 కప్పు



బియ్యప్పిండి 1 కప్పు, మెంతులు 1 చెంచా
జీలకట్ట 1 చెంచా, ఇంగువ కాస్త
పసుపు కొంచెం, , ఎండుమిర్చి 5
పచ్చిమిర్చి 5, ఉల్లిముక్కలు 1 కప్పు
ఉప్పు 2 చెంచాలు

బాణలిలో పోపులు వేయించి, అందులో కొబ్బరి కోరు కలపాలి. చింతపండు రసాన్ని మరగించాక పోపు కలపాలి. వేరే గిన్నెలో ఉల్లి, పెండలం ముక్కలు ఉడికించి, మరగించిన చింతపండు రసంలో వేయాలి. చివరగా ఇంగువ, బియ్యప్పిండి కలిపి, పొంగు వస్తుండగా పులుసును కిందకు దింపేయాలి.

### కూర



పెండలం ముక్కలు 2 కప్పులు
ఉప్పు 1 చెంచా
పసుపు 1/2 చెంచా
ఎండుమిర్చి 5
మినప్పప్పు, శెనగపప్పు 4 చెంచాలు
ఆవాలు, జీలకట్ట 2 చెంచాలు
పచ్చిమిర్చి 6
కరివేపాకు కొంచెం

పసుపు, ఉప్పు వేసి పెండలం ముక్కల్ని నీటిలో ఉడికించి వార్చి పెట్టాలి.

బాణలిలో పోపులు వేయించాక అందులో నలగ్గొట్టిన ఎండుమిర్చి, పచ్చిమిర్చి, పెండలం ముక్కలు, ఉప్పు కలపాలి. చివరగా నిమ్మరసం వేయాలి. ఈ కూర అన్నం, చపాతీ, పూరీల్లోకి బాగుంటుంది.

### అల్లం కూర

అల్లం, పచ్చిమిర్చి పేస్ట్ 1/2 కప్పు
పెండలం ముక్కలు 4 కప్పులు
నూనె 5 చెంచాలు, ఎండుమిర్చి 4
కరివేపాకు కొంచెం,
పోపులు 4 చెంచాలు
ఉప్పు 2 చెంచాలు
పసుపు 1/2 చెంచా

ముందుగా ఉప్పు, పసుపువేసి పెండలం ముక్కలను ఉడికించాలి. బాణలిలో పోపులు వేయించి, పచ్చిమిర్చి పేస్ట్ కలపాలి. ఇందులో పెండలం ముక్కలు, ఉప్పు వేస్తే రుచికరమైన కూర సిద్ధం.



# కెరీర్‌ను మలుపు తిప్పిన బిల్లా

నయనతార ఇప్పటివరకూ ఎన్నో సినిమాల్లో నటించింది. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించింది. యాక్షన్ చిత్రాలు..లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు..అవసరం మేర సీత పాత్రలు ఒకటేంటి వెండి తెరపై నయన్ చేయని సాహసమంటూ లేదనే చెప్పాలి. పాత్రని బట్టి తనను తాను మౌల్డ్ చేసుకుని ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించిన నటి ఆమె. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోగల నటి అని ప్రూవ్ చేసుకుంది.

మరి నయనతార మెచ్చిన పాత్ర ఏది? ఆమె ఎక్కువగా ఇష్టపడే రోల్ ఏది? ఆ సినిమా ఏంటి? అంటే నయన్ మనసులో సైతం అలాంటి సినిమా..పాత్ర ఒకటి ఉందని తాజాగా లీక్ ఇచ్చింది నయన్. 'బిల్లా' సినిమా తన కెరీర్ టర్న్ చేసిందని అంది. అంతకుముందు వరకూ గ్రామీణ వాతావరణం ఉన్న పాత్రలు పోషించడం అప్పుడే 'బిల్లా' లో గ్లామర్ పాత్ర రావడంతో తన కెరీర్ మొత్తం మారిపోయిందని తెలిపింది. రోటీన్ పాత్రల నుంచి 'బిల్లా' రోల్ తనని డీవియేట్ చేసిందని...ఎలాంటి పాత్రలు ఎంచుకుంటే ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుందన్నది ఆ సినిమా ఓ మార్గాన్ని వేసిందని చెప్పుకొచ్చింది.

# ఏప్రిల్ 11న గీతాంజలి మళ్లీ వచ్చింది

కెరీర్ ప్రారంభించి పద్దెనిమిదేళ్లు దాటినా.. ఇప్పటికీ క్రేజీ ప్రాజెక్ట్స్‌తో సత్తా చాటుతోంది అంజలి. అచ్చతెలుగమ్మాయిగా ఎంట్రీ ఇచ్చి.. తెలుగుతో పాటు తమిళ, కన్నడలోనూ నటిగా ప్రూవ్ చేసుకుంది. హీరోయిన్‌గా, ఫిమేల్ లీడ్‌గా, ఇంపార్టెంట్ రోల్స్ చేస్తూ వరుస సినిమాల్లో నటిస్తోంది అంజలి. తాజాగా ఆమె నటించిన 50వ చిత్రం విడుదలవుతోంది. పదేళ్ల క్రితం 'గీతాంజలి'గా ఆకట్టుకున్న ఆమె.. ఇప్పుడు 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అంటూ సీక్వెల్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. వాస్తవానికి ఈ చిత్రాన్ని మార్చి 22న విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. కానీ ఆ డేట్‌కు మరో మూడు సినిమాల రిలీజులు ఉండటంతో తమ చిత్రాన్ని వాయిదా వేస్తూ మంగళవారం కొత్త విడుదల తేదీని ప్రకటించారు. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 11న ఈ చిత్రాన్ని వరల్డ్‌వైడ్‌గా విడుదల చేస్తున్నట్టు అనౌన్స్ చేశారు. ఇది అంజలికి ల్యాండ్ మార్క్ మూవీ కావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ వాటిని మరింత పెంచాయి. కోన వెంకట్ సమర్పణలో ఎంవీవీ సత్యనారాయణ జీవీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శివ తుర్లపాటి దర్శకత్వం వహించాడు. సునీల్, అలీ, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, సత్య, షకలక శంకర్ ఇతర పాత్రలు పోషించారు. మరోవైపు రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న అంజలి.. ప్రస్తుతం నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్‌లో చిల్ అవుతున్న ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.



# శర్వానంద్ తండ్రిగా రాజశేఖర్!



టాలీవుడ్‌లో టాలెంటెడ్ యాక్టర్స్‌లలో శర్వానంద్ ఒకరు. చాలా కాలంగా సరైన హిట్ కోసం చూస్తున్న ఈ యంగ్ హీరో..సైలెంట్‌గా వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్స్ ఇస్తున్నాడు. ప్రస్తుతం శర్వా డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కిస్తున్న బేబీ ఆన్ బోర్డు అనే సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఈ మధ్యన కంప్లీట్ చేసుకుంది. లేటెస్ట్‌గా శర్వా మరో మూవీని స్టార్ట్ చేసేశాడు. లూజర్ వెబ్ సీరీస్‌తో మంచి పేరు తెచ్చుకున్న డైరెక్టర్ అభిలాష్ రెడ్డితో తన తరువాత సినిమా చేస్తున్నాడు. ఎలాంటి హడావుడి లేకుండా ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరుపుకుంది.అంతేకాదు..అపుడే ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ కూడా కంప్లీట్ చేసే పనిలో ఉన్నారు మేకర్స్. యూవీ క్రియేషన్స్ ఈ సినిమాని తెరకెక్కిస్తోన్న ఈ సినిమా నుంచి ఒక క్రేజీ వార్త వినిపిస్తోంది. అదేంటంటే..ఈ సినిమాలో శర్వానంద్ తండ్రిగా..ఒకప్పటి స్టార్ హీరో నటిస్తున్నట్లు సమాచారం. ఆయన ఇంకెవరో కాదు, యాంగ్రీ యంగ్ మాన్‌గా టాలీవుడ్‌లో స్టార్ హీరోల్లో ఒకరైన రాజశేఖర్ ఈ సినిమాలో తండ్రి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన అప్డేట్‌ను మేకర్స్ ప్రకటించే అవకాశం ఉంది. ఈ సినిమాలో హీరో రాజశేఖర్ పాత్ర..కథలో మలుపు తిప్పబోతుందని..తండ్రికి కొడుకుకి మధ్య జరిగే బలమైన సీన్స్ కూడా చాలానే ఉంటాయనే సమాచారం. అందుకే, ఈ సినిమాలో నటించడానికి రాజశేఖర్ ఒప్పుకున్నట్లు తెలుస్తోంది.

# బాలీవుడ్‌లో రీ ఎంట్రీ



'జైలర్' చిత్రంతో గత ఏడాది భారీ విజయాన్ని దక్కించుకున్నారు సూపర్‌స్టార్ రజనీకాంత్. అయితే ఆయన అతిథి పాత్ర పోషించగా..ఇటీవల విడుదలైన 'లాల్ సలాం' చిత్రం మాత్రం ఫెయిల్యూర్‌గా నిలిచింది. రజనీకాంత్ ప్రస్తుతం టీజీ జ్ఞానవేల్‌రాజా, లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో సినిమాలు చేస్తున్నారు. తాజాగా ఆయన లైనప్‌లోకి మరో భారీ సినిమా చేరింది. బాలీవుడ్‌లో ఎన్నో కమర్షియల్ హిట్ సినిమాలతో అగ్ర నిర్మాతగా కొనసాగుతున్నారు సాజిద్ నదియావాలా.

ఆయన త్వరలో రజనీకాంత్‌తో భారీ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ ద్వారా తెలియజేస్తూ రజనీకాంత్‌తో దిగిన ఫోటోను షేర్ చేశారు. 'రజనీకాంత్ వంటి లెజెండ్‌తో సినిమా చేయడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. మా ప్రయాణం మరచిపోలేని విధంగా ఉండాలని కోరుకుంటున్నా' అని సాజిద్ నదియావాలా పేర్కొన్నారు. ఈ సినిమాకు సంబంధించిన దర్శకుడు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. సాజిద్ నదియావాలా ప్రస్తుతం బాలీవుడ్‌లో 'చందూ ఛాంపియన్' 'హౌస్‌ఫుల్-5' వంటి భారీ సినిమాలను తెరకెక్కిస్తున్నారు.




# రోహిత్ నాయకత్వం అద్భుతం..

భారత కెప్టెన్ రోహిత్ శర్మ నాయకత్వ లక్షణాలు అద్భుతంగా ఉన్నాయని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా అభినందించాడు. తాజాగా ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంలో హిట్‌మ్యాన్ సారథ్యం ప్రధాన కారణమని రైనా వ్యాఖ్యానించాడు. ఎక్కువ మంది యువకులు ఉన్నా సరే ఎలాంటి ఒత్తిడికి గురి కాలేదని పేర్కొన్నాడు. ఈ టెస్టు సిరీస్‌లోనే నలుగురు భారత ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయడం గమనార్హం. తొలుత 0-1 తో వెనుకబడినా అనంతరం పుంజుకుని సిరీస్‌ను సొంతం చేసుకోవడం గొప్ప విషయమని రైనా తెలిపాడు. "రోహిత్ కెప్టెన్సీ గురించి ఎంత మాట్లాడినా తక్కువే. అతడి నాయకత్వం అద్భుత స్థాయిలో ఉంది. తప్పకుండా ధోనీ తర్వాత అత్యుత్తమ కెప్టెన్ రోహిత్ అనడంలో సందేహం లేదు. యువ క్రికెటర్లకు అవకాశాలు కల్పించడంలో ధోనీ మాదిరిగానే రోహిత్ ముందుంటాడు. 'కెప్టెన్ కూల్' నాయకత్వంలో నేను చాలా ఏళ్లు క్రికెట్ ఆడా. అలాగే సౌరభ్ గంగూలీ కూడా కుర్రాళ్లకు స్వేచ్ఛ ఇచ్చేవాడు. అతడి తర్వాత ధోనీ జట్టును ముందుండి నడిపించాడు. ఇప్పుడు రోహిత్ సరైన దిశలోనే ఉన్నాడు. పక్కా ప్లానింగ్‌తో వ్యూహాలను పన్నుతున్నాడు. గత కొన్నేళ్లుగా ఇలా ఆటగాళ్లను రొటేట్ చేసిన పద్ధతిని చూడలేదు. గతంలో ఫాస్ట్ బౌలర్లు తరచూ గాయాలబారిన పడేవారు. ఇప్పుడు ఇంజూరి మేనేజ్‌మెంట్‌తో ఆ ప్రమాదం తగ్గింది" అని రైనా వ్యాఖ్యానించాడు. ఆర్థిక కష్టాలను ఎదుర్కొని మరీ గొప్ప క్రికెటర్‌గా మారిన రోహిత్ శర్మ గురించి చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ ఓ ఆసక్తికర విషయం చెప్పారు. మెర్సిడెజ్ కార్‌ను కొనడం కల అని.. తప్పకుండా భవిష్యత్తులో నెరవేర్చుకుంటానని రోహిత్ చెప్పాడట. "నేను, రోహిత్ ఓసారి దారిలో వెళ్తూ మెర్సిడెజ్ కారును చూశాం. అప్పుడు రోహిత్ స్పందిస్తూ "సర్, ఏదొక రోజు అలాంటి కారును కొంటా' అని అన్నాడు. అప్పుడు అతడు ముంబయి తరఫున అండర్ -19 జట్టుకు ఎంపికయ్యాడు. అప్పటికి పెద్ద టోర్నీల్లో ఆడలేదు. ఇది సాధ్యమేనా? అని అనిపించినా.. రోహిత్ ఆత్మవిశ్వాసంతో ఆ మాట అన్నాడు" అని దినేశ్ వెల్లడించారు.

# ఐసీసీ ర్యాంకుల్లో జైస్వాల్ జోరు..



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ బ్యాటర్ల కొత్త ర్యాంకింగ్ జాబితాను ప్రచురించింది. ఈసారి కూడా న్యూజిలాండ్ ఆటగాడు కేన్ విలియమ్సన్ అగ్రస్థానానంలో కొనసాగుతున్నాడు. అలాగే ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ రెండో స్థానంలో నిలిచాడు. అయితే ఐదు టెస్టుల సిరీస్ లో భాగంగా ఇంగ్లండ్‌పై అద్భుత ప్రదర్శన చేసిన యశస్వి జైస్వాల్ ఈసారి మరో రెండు స్థానాలు ఎగబాకడం విశేషం. గత జాబితాలో 14వ స్థానంలో ఉన్న ఈ యంగ్ సెన్సేషన్ కొత్త ర్యాంకింగ్ జాబితాలో 12వ స్థానానికి ఎగబాకాడు. ఇక్కడ గమనించాల్సిన ప్రధాన విషయం ఏమిటంటే యస్సావ్ జైస్వాల్ ఇప్పటి వరకు కేవలం 8 టెస్టు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. మొత్తం 15 ఇన్నింగ్స్‌లలో 971 పరుగులు చేశాడు. అంతేకాకుండా ఒకే సంవత్సరంలో టెస్ట్ క్రికెట్‌లో 12వ ర్యాంక్‌ను పొందాడు. ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే కొత్త టెస్టు బ్యాటర్ల టాప్-10 జాబితాలో టీమిండియా నుంచి ఒక్క ఆటగాడు మాత్రమే చోటు దక్కించుకున్నాడు.

అది కూడా విరాట్ కోహ్లీ కావడం ఇక్కడ మరో ఆసక్తికర విషయం. ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు కింగ్ కోహ్లీ దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం విరాట్ 9వ ప్లేస్ లో కొనసాగుతున్నాడు. ఫిబ్రవరి 29 నుంచి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. అలాగే ఆఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్ మధ్య టెస్టు మ్యాచ్ జరుగుతోంది. భారత్, ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్‌లో చివరి మ్యాచ్ మార్చి 7 నుంచి ప్రారంభం కానుంది. అందువల్ల వచ్చే వారం ఐసీసీ ర్యాంకింగ్స్‌లో గణనీయమైన మార్పు వచ్చే అవకాశం ఉంది.

# జిమ్‌లో చెమటోడుస్తున్న రిషబ్ పంత్..



వికెట్ కీపర్ రిషబ్ పంత్.. ఐపీఎల్ 2024 కోసం రెఢీ అవుతున్నాడు. ఫిట్‌నెస్ కోసం అతను తీవ్రంగా శ్రమిస్తున్నాడు. జిమ్‌లో గంటలు గంటలు ఎక్సర్‌సైజ్‌లు చేస్తున్నాడు. జిమ్ సెషన్‌కు చెందిన ఓ వీడియోను తన ఇన్‌స్టాలో పోస్టు చేశాడు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.

2022 డిసెంబర్ నుంచి రిషబ్ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఆ ఏడాది డిసెంబర్ 30వ తేదీన రిషబ్ కారు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. రెండేళ్ల తర్వాత మళ్లీ క్రికెట్ మైదానంలో అడుగుపెట్టాలన్న ఉద్దేశంతో అతను కసరత్తులు చేస్తున్నాడు.

కారు ప్రమాదం నుంచి కోలుకున్న రిషబ్.. బెంగుళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకున్నాడు. పూర్తి స్థాయిలో అతను రికవరీ అయ్యాడు. అయితే ఐపీఎల్ 2024కు రిషబ్ పంత్ ఫిట్‌గా ఉన్నట్లు ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన కోచ్ రిక్కీ పాంటింగ్ తెలిపాడు. ఐపీఎల్‌లో పంత్ అన్ని మ్యాచ్‌లు ఆడుతాడన్న నమ్మకం ఉందని రిక్కీ చెప్పాడు.

# ముంబయి జట్టులో శ్రేయస్




బీసీసీఐ హెచ్చరికతో ఆటగాళ్లు దారిలోకి వస్తున్నారు. శ్రేయస్ అయ్యర్ రంజీ ట్రోఫీ సెమీఫైనల్లో ఆడనున్నాడు. తమిళనాడుతో సెమీఫైనల్లో తలపడే జట్టులోకి ముంబయి సెలక్టర్లు అయ్యర్‌ను ఎంపిక చేశారు. వెన్ను గాయం, ఫామ్‌తో తంటాలు పడుతున్న శ్రేయస్‌ను ఇంగ్లాండ్‌తో చివరి మూడు టెస్టులకు ఎంపిక చేయని సంగతి తెలిసిందే. టీమ్‌ఇండియా ఆటగాళ్లు జాతీయ జట్టులో లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ ఆదేశించినా శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లు విస్మరించడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. వారిద్దరిని కాంట్రాక్ట్ ఆటగాళ్ల జాబితా నుంచి బోర్డు తప్పించనుందని వార్తలొచ్చాయి. వెన్ను గాయం కారణంతో శ్రేయస్ రంజీ క్వార్టర్‌ఫైనల్‌కు దూరమయ్యాడు. అయితే అతడు ఫిట్‌గా ఉన్నాడని జాతీయ క్రికెట్ అకాడమీలో క్రీడల వైద్య నిపుణుడు నితిన్ పటేల్ సెలక్టర్లకు లేఖ రాయడం దుమారం రేపింది. మరోవైపు వ్యక్తిగత కారణాలతో నిరుడు దక్షిణాఫ్రికా పర్యటన నుంచి అర్ధంతరంగా తిరిగొచ్చిన కిషన్ కూడా ఆట బాట పట్టాడు. డీవై పాటిల్ టీ20 మ్యాచ్‌లో ఆర్‌బీఐ తరఫున బరిలో దిగిన అతడు 12 బంతుల్లో 19 పరుగులు చేశాడు. కుర్రాళ్లు ఐపీఎల్‌పై ఆసక్తితో దేశవాళీ క్రికెట్ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని భావిస్తోన్న బీసీసీఐ.. ఆటగాళ్లు కచ్చితంగా దేశవాళీ మ్యాచ్‌లు ఆడేలా నిబంధన తీసుకురావాలని చూస్తోంది. ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడినవారికి నగదు ప్రోత్సాహకం ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తోంది.



# అరుంధతికి జరిమానా

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో హైదరాబాదీ పేసర్ అరుంధతి రెడ్డిపై జరిమానా పడింది. లీగ్ రెండో సీజన్‌లో భాగంగా.. సోమవారం యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నిబంధనలు అతిక్రమించినందుకు గానూ నిర్వాహకులు ఈ ఢిల్లీ పేసర్ మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించారు. ప్రత్యర్థి బ్యాటర్‌ను ఔట్ చేసిన అనంతరం అరుంధతి పరుష పదజాలం వినియోగించడంతో ఈ శిక్ష పడింది.



## రేవంత్.. ఆ 17 సీట్లు గెలిచి
# నీ మగతనం చూపించు...

- సోనియా గాంధీ, ప్రియాంక గాంధీని అవమానించినట్లేనా?
- సీఎం కుర్చీ నీకు ఇనాం కిందనే వచ్చింది
- సీఎం రేవంత్ రెడ్డి మాటలు జుగుప్సాకరం
- సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే కడియం ఫైర్

హన్మకొండ,(వెలుతురు): రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిని అనే సోయి మరచి మాట్లాడుతున్నాడు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ప్రతిపక్షలపై దాడి. మగాడివి అయితే ఒక్క ఎంపీ సీటు గెలువు అని ఒక ముఖ్యమంత్రి మంత్రి మాట్లాడటం సిగ్గు చేటు. మల్కాజిగిరి ఎంపీగా ఉన్న నువ్వు 7 అసెంబ్లీ నియో జకవర్గాలలో ఒక్క సీటు కూడా ఎందుకు గెలిపించుకోలేదు? రాజకీయాలలో మగతనం గురించి మాట్లాడుతున్నావు అంటే మీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీని, ప్రియాంక గాంధీని అవమానించినట్లేనా?

ఇదేనా నువ్వు నేర్చుకున్న సభ్యతా సంస్కారం? తెలం గాణలోని 17 ఎంపీ స్థానాలను గెలుచుకొని నీ మగతనం ఏంటో నిరూపించుకో.రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఈనాం కింద రాలేదు, వారసత్వంగా రాలేదు అంటున్నాడు. కచ్చితంగా సీఎం కుర్చీ నీకు ఇనాం కిందనే వచ్చింది. కాంగ్రెస్ పార్టీ కుటుంబ రాజకీయాలపై మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు.

ఇప్పటి కూడా ఇందిరా గాంధీ పేరు చెప్పంది మీకు పూట గడవదు. కాంగ్రెస్ పేరుకే జాతీయ పార్టీ. నిజానికి ప్రాంతీయ పార్టీ. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి గా కాకుండా, తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రిగా వ్యవహారించాలి. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారు.

కాళేశ్వరం అంటే ఒక్క మెడిగడ్డ మాత్రమే కాదు. కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ లబ్ది కోసమే కాళేశ్వరాన్ని వాడుకుంటుంది. కాళేశ్వరం పై నిపుణుల కమిటీతో విచారణ జరిపి బాధ్యులపై చట్టారీత్య చర్యలు తీసుకోవాలి. మెడిగడ్డను రిపేర్ చేయకుండా మొత్తం కొట్టుకుపోవాలనే దుర్మార్గపు ఆలోచనలో ఉన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు, నీచ రాజకీయాలు మానుకోవాలి. ముఖ్యమంత్రి మంత్రి భాషను సవరించుకొని జాగ్రత్తగా మాట్లాడటం నేర్చుకోవాలి.

వరంగల్ జిల్లా ఎంపీ పసునూరి దయాకర్ , వరంగల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్
# జీతాలు చెల్లించాలి



- ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్

హైదరాబాద్, (వెలుతురు): ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఆచరణలో మాత్రం మాట తప్పింది. గతేడాది డిసెంబర్ నెలకు సంబంధించి 10,632 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు, జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించి 12,660 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు అందలేదు. ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులకు 3 నెలల నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి. మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట ఛార్జీలు, కోడిగుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

# రేవంత్ చిల్లర ప్రవర్తన

- కుర్చీ కిక్కెక్కి పిచ్చెక్కిన రేవంత్
- బూతులు.. బెదిరింపులతో బరితెగుంపు
- డైలాగ్‌లతో గోల్ మాల్ కుట్ర
- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్



హైదరాబాద్, (వెలుతురు): అసాధ్యమనుకున్న అధికారం ఆయాచితంగా అందడంతో ,అహంకారం ఆవహించి సీఎం రేవంత్ రెడ్డి సోయి లో లేకుండా పోయారని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ విమర్శించారు. తాగుబోతులు నీషా ఎక్కువై వాగినట్టు,కుర్చీ కిక్కెక్కి రేవంత్ కు పిచ్చెక్కిందని ధ్వజమెత్తారు. చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్ర సంపద పెంచిన కేసీఆర్ ,దాన్ని తెలంగాణ ప్రజలకు పెట్టుబడిగా పంచి,పంటల విప్లవం సాకారం చేశాడని అన్నారు. తొమ్మిదేళ్ల లో రెండేళ్ల కరోనా కష్టాలు, కేంద్ర ఇబ్బందులు తట్టుకొని ఒక్క రైతు బంధు ద్వారానే 85 లక్షల మంది రైతులకు 83వేల కోట్ల రూపాయలను కేసీఆర్ సర్కార్ పంచిందన్నారు. 2కోట్ల18లక్షల టన్నుల వరి ధ్యానం ఉత్పత్తి తో దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను నాటి సీఎం కేసీఆర్ ఎదిగించారన్నారు.

2014లో 7,778మెగావాట్ల రాష్ట్ర స్థాపిత విద్యుత్ స్థామర్థ్యాన్ని,పదేళ్ల లోనే 17,234 మెగావాట్ల కు పెంచి, విద్యుత్ వెలుగులవనంలా తెలంగాణను మార్చివేసింది బీఆర్ఆఎస్ ప్రభుత్వమేనని వివరించారు. ఎదిగిన తెలంగాణ మీద వాలిన రాజకీయ రాబందులా రేవంత్ సర్కార్ ఆర్థిక వ్యవస్థతో చెలగాటమాడుతున్నదని ఆవేదన వెలిబుచ్చారు. గ్యారెంటీలలో గోరంత అమలు చేస్తూ,ఎగ్గొడుతున్న కొండంత హామీలపై జనం దృష్టి మళ్ళకుండా ,తిట్లతో కాంగ్రెస్ సర్కార్ గోల్ మాల్ గేమ్ ఆడుతున్నదని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్ హస్తం సర్కార్ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నదని,కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ రేపోమాపో అన్నట్లున్నదని,పార్లమెంట్ ఎన్నికల తర్వాత రేవంత్ క్యాబినెట్ లో కూడా కిక్ బాక్సింగ్ ఖాయమని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ లను ఎవరూ కూల్చరని,భస్మాసురుల్లా వారి ప్రభుత్వ తలపై వారే చెయ్యేసుకొని పడేసుకుంటారని అన్నారు.

అయినా సీఎంలా హుందాగా ప్రవర్తించకుండా సమర సింహారెడ్డి సినిమా డైలాగ్‌లతో రేవంత్ పరువును బజారు నేసుకున్నాడని దుయ్యబెట్టారు.

# ఏపీ హైకోర్టులో అమరావతి రైతులకు ఊరట

### రైతుల ప్లాట్లను రద్దు నోటీసుల కొట్టివేత

అమరావతి,ఫిబ్రవరి28(వెలుతురు): ఏపీ హైకోర్టులో అమరావతి రైతులకు ఊరట లభించింది. రైతులకు ఇచ్చిన ప్లాట్లను రద్దు చేస్తూ జారీ చేసిన నోటీసులను హైకోర్టు కొట్టివేసింది. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు గతంలో సీఆర్డీయే ప్లాట్లు ఇచ్చింది. ప్లాట్లను రద్దు చేస్తూ 862 మంది రైతులకు సీఆర్డీఏ, రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీంతో రైతులు హైకోర్టును ఆశ్రయించారు.ప్లాట్ల రద్దు, సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని నోటీసులను సవాల్ చేస్తూ పలువురు రైతులు హైకోర్టుకు వెళ్లారు. అయితే సీఆర్డీఏ చట్టంలో మార్పులు చేశామని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు, ఇంద్రనీల్ వాదనలు వినిపించారు.

ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో నోటీసులు, ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# మెదక్ చర్చిని సందర్శిస్తా

- క్రైస్తవులకు అండగా నిలుస్తాం
- క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (వెలుతురు): సమాజంలో శాంతి, ప్రేమ సందేశాలను పంచే క్రైస్త వులకు అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మెదక్ డయాసిస్ బిషప్ పద్మారావు, రెవరెండ్ జాన్ జార్జ్, డాక్టర్ ఏఎంజే కుమార్, శ్యామ్ అబ్రహం, అనిల్ థామస్‌తో పాటు వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, ఇండిపెండెంట్ చర్చిల ప్రతి నిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధ వారం కలిశారు.

చర్చిల ఆస్తుల ఆక్రమణ సహా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు ముఖ్యమంత్రికి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి చర్చిల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని, కొత్త చర్చిల నిర్మాణానికి అనుమతులు సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. క్రైస్తవుల శ్మశాన వాటికలకు అవసరమైన స్థలం కేటాయిస్తామన్నారు. మెదక్ చర్చిని సందర్శించాలని చర్చి ప్రతినిధులు కోరగా అందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు.

పీసీసీ అధ్యక్షుని హెూదాలో ఎన్నికలకు ముందు మెదక్ చర్చిని సందర్శించానని, తప్పకుండా మరోసారి మెదక్ చర్చిని సందర్శిస్తానని తెలిపారు. మల్కాజిగిరి ఎంపీ ఎన్నికలకు ముందు సికింద్రాబాద్‌లో క్రైస్తవ మత పెద్దలతో పలు అంశాలపై చర్చించానని, ఎంపీగా ఎన్నికైన తర్వాత క్రిస్మస్ సహా పలు వేడుకల్లో పాల్గొన్నానని, వారితో సమావేశమయ్యానని గుర్తు చేశారు. అందరి సహకారంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, తమ ప్రభుత్వంలో మతపరమైన స్వేచ్ఛ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

### దేశంలో భయానక పరిస్థితులు

2014లో కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భయానక పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ద్వితీయ శ్రేణి పౌరులుగా బతికే పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో అల్లర్లు, ఘర్షణలు జరిగితే పాల కులు అణిచివేసేవారని, కానీ పాలకులుగా ఉన్నవారే ఘర్షణలకు కారణమవుతున్నారంటూ మణిపూర్, గుజరాత్ ఘటనలను ముఖ్యమంత్రి ఉదాహరించారు.

ఇది దేశ శ్రేయస్సుకు మంచిది కాదని, అంతా పరమత సహనం పాటించాలన్నారు. రాహుల్ గాంధీ కావాలనుకుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధాన మంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని, ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమన్నారు. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు జోడో యాత్ర చేపట్టారని, తర్వాత మణిపూర్ నుంచి గుజరాత్‌కు రెండో విడత యాత్ర ప్రారంభించారని తెలిపారు.

ఘర్షణలు చోటుచేసుకుంటున్న మణిపూర్‌కు ప్రధాన మంత్రి, కేంద్ర హెూం శాఖ మంత్రి వెళ్లలేదని, రాహుల్ గాంధీ వెళ్లడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి ఘర్షణలను నిరోధించాయన్నారు. తెలంగాణలో లౌకిక ప్రభుత్వం ఏర్పడిందని, కేంద్రంలోనూ లౌకిక ప్రభుత్వం ఏర్పాటుకు అంతా సహకరించాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేం దుకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### మోదీకి మద్దతుగా కేసీఆర్

జాతీయ స్థాయి ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల ఔచిత్యం లేదని, ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే సీట్లన్నీ నరేంద్ర మోదీకి ఉపయోగపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ 2014లో 11, 2019లో 9 ఎంపీ సీట్లు గెలిచారని, నరేంద్ర మోదీ తెచ్చిన 370 రద్దు, జీఎస్టీ, నోట్ల ఉపసంహరణ, రైతు వ్యతిరేక బిల్లులకు మద్దతు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

ప్రతి దశలోనూ కేసీఆర్ మోదీకి మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ నేపథ్యంలో ఓట్ల చీలికకు అవకాశం ఇవ్వవద్దన్నారు. జాతీయ స్థాయిలో లౌకిక ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ప్రగతిపై రేవంత్ రెడ్డి విషం

- మంత్రుల ఖాతాల్లోకి రైతుబంధు డబ్బులు
- విధ్వంసం వైపుకు రేవంత్ రెడ్డి నడిపిస్తున్నాడు
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

హైదరాబాద్, (వెలుతురు): చేవెళ్ళ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషను ఖండిస్తున్నాం. కాంగ్రెస్ హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు శఠగోపం పెట్టారు. 90 లక్షల రేషన్ కార్డుదారులకు పథకాలు వర్తింప చేయాలి. 40 లక్షల గ్యాస్ కనెక్షన్స్ కు మాత్రమే సబ్సిడీ ఇస్తామని చెప్పారు. కోటీ ఐదు లక్షల గృహాలకు 200 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలి. సవాల్ విసిరే అర్హత రేవంత్ రెడ్డికి లేదు. 2018 కొడంగల్ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా అని రేవంత్ రెడ్డి అనలేదా? 2016 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని రేవంత్ రెడ్డి అనలేదా?

రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించి కాంగ్రెస్ లోక్ సభ ఎన్నికలకు వెళ్లే సత్తా వుందా? రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హెూదా దక్కదు. తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంసం వైపుకు రేవంత్ రెడ్డి నడిపిస్తున్నాడు. తెలంగాణ ప్రగతిపై రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారు.

కృష్ణా నదిపై వున్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించినందుకు రేవంత్ రెడ్డిని పొగడాలా 4000 పింఛన్,రైతు రుణమాఫీ ఎటు పోయింది? బూతు పురాణాలు,అబద్ధాల ప్రచారం రేవంత్ రెడ్డి చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. ప్రజల



దృష్టిని మరల్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు.

రేవంత్ రెడ్డి ఏ.డీ (అటెన్షన్ డైవెర్షన్)లా మాట్లాడుతున్నారు. అసెంబ్లీ,సచివాలయం, మేడారం జాతర ఎక్కడైనా రేవంత్ రెడ్డి భాష ఒకటే విధంగా వుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొడతామని ఎవరు అన్నారు? కాంగ్రెస్ పార్టీలోనే పది గుంపులు ఉన్నాయి. రేవంత్ రెడ్డి 5 ఏళ్ళు సీఎంగా ఉండి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

తెలంగాణను బంగారు పళ్ళెంలో పెట్టి రేవంత్రెడ్డి కి అప్పగించాము. రైతు బంధు డబ్బులు మంత్రుల ఖాతాల్లోకి వెళ్తున్నాయి. ఏ ఏ కంపెనీలకు డబ్బులు చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేస్తారా? మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లను మరమ్మతులు చేయాలి. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో నీళ్ల కోసం రైతులు రోడ్లు ఎక్కుతున్నారు.

తక్షణమే డీఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలి. గ్రూప్ 1 లో 1500 ఉద్యోగాలు ఉన్నాయని అన్నారు...ఇప్పుడు 1500 ఉద్యోగాలు ఎటు వెళ్లాయి? గ్రూప్ 2,గ్రూప్ 3 నోటిఫికేషన్ ఇవ్వాలి, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడుపుతున్నారనే సోయితో మాట్లాడాలి. ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి.

గురుకుల పాఠశాలల్లో పిల్లలు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. రేవంత్ రెడ్డి ఎంత మందిని బెదిరిస్తే అంత తిరుగుబాటు వస్తుంది. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు నాయుడు,వైఎస్,రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ని ఎదుర్కొన్నాం. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని ప్రజలు గ్రహిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఏం చెప్పి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారో? ఉమ్మడి ఏపీలో ఎన్టీఆర్,వైఎస్ఆర్ ప్రజల్లో ముద్ర వేసుకున్నారు. కానీ రేవంత్ ఒక్క కిరణ్ కుమార్ రెడ్డి,ఒక్క రోశయ్య లాగా మిగిలిపోతాడు. తెలంగాణల రాష్ట్రంలో కేసీఆర్ తెలంగాణ తెచ్చి, తన పరిపాలనతో ప్రజల్లో ముద్ర వేసుకున్నారు.

# సీఎం అనే సోయి రేవంత్ రెడ్డికి లేదు

- గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం బోగస్
- ఆరు గ్యారెంటీల చట్టబద్ధత ఏమైంది?
- పింఛన్లు 4,000 ఎప్పటి నుండి అమలు చేస్తారు?
- రు గ్యారెంటీలు అని చెప్పి ఆరు వందల కొర్రీలు
- ఫ్రస్టేషన్ లో రేవంత్ రెడ్డి
- మాజీమంత్రి,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

హైదరాబాద్, (వెలుతురు): మహిళలను కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగానే రేవంత్ రెడ్డి భాష ఉంది. ముఖ్యమంత్రి అనే సోయి రేవంత్ రెడ్డికి లేదు. ఇందిరమ్మ రాజ్యం అంటూ మహిళలను అగౌరవపర్చే విధంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఎన్ని హామీలు ఉన్నాయో రేవంత్ రెడ్డికి తెలుసా?

మహాలక్ష్మి పథకం కిందనే మూడు హామీలు ఉన్నాయి. మహిళలకు ఇస్తామన్న 2,500 రూపాయల హామీ ఏమైంది? 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ 40 లక్షల మందికి మాత్రమే వర్తిస్తుంది. మొత్తం రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. గ్యాస్ కనెక్షన్లు కేవలం మహిళల పేరు మీద ఉంటేనే సబ్సిడీ వస్తుందని ప్రభుత్వం చెప్తోంది. గ్యాస్ కనెక్షన్లు పురుషుల పేరు మీద ఉన్నా సబ్సిడీ వర్తింప చేయాలి. గ్యాస్ సిలిండర్ డబ్బులు మొత్తం కట్టించుకుని సబ్సిడీ డబ్బులు బ్యాంకు ఖాతాలో వేస్తామని అంటున్నారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం బోగస్ పథకంగా మారింది.



ఆరు గ్యారెంటీల్లో మొత్తం 13 హామీలు ఉన్నాయి. రాష్ట్రంలో మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపాలి. మహిళలకు సరిపడా బస్సులను ప్రభుత్వం నడపాలి. ఆరు గ్యారెంటీల చట్టబద్ధత ఏమైంది? పింఛన్లు 4,000 ఎప్పటి నుండి అమలు చేస్తారు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చూసి ప్రజలు ఓట్లు వేశారు. గుడ్డిగా హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఆరు వందల కొర్రీలు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి పరుష పదజాలం మానుకోవాలి. కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడమే రేవంత్ రెడ్డి ఎజెండా.

రేవంత్ రెడ్డి సీటును టచ్ చేసే వాళ్ళు పక్కనే ఉన్నారు. రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్ లో వున్నారు. తాను జైలుకు వెళ్లానని అందరిని జైలుకు పంపాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. దళితులు,గిరిజనులకు బిఆర్ఎస్ ప్రభుత్వం 100 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చింది. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేది 100 యూనిట్లేనా? కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన ఉద్యోగ నియామక పత్రాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లు.


తెలంగాణ వచ్చాక ప్రతి జిల్లాకు కేసీఆర్ మెడికల్ కాలేజీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి తన నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ ఇచ్చారు. రైతులకు ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదు. రాష్ట్రంలో కౌలు రైతులను ఏ విధంగా గుర్తిస్తారు? రైతులకు ఇస్తామన్న బోనస్ ఏమైంది? మేడిగడ్డను రిపేర్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ళపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఎల్.ఆర్.ఎస్.ఉచితంగా అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఓవైసీ తొత్తులు

- పాత బస్తీ బాగుపడాలంటే బిజెపిని గెలిపించాల్సిందే
- కాంగ్రెస్ నేతలు పాకిస్థాన్‌కి జిందాబాద్ అనడం సిగ్గు చేటు
- విజయ సంకల్ప యాత్రలో బీజేపీ ఎంపీ డా లక్ష్మణ్
- విజయ సంకల్ప యాత్రతో పాత బస్తీ కాషాయ మయం

హైదరాబాద్, (వెలుతురు): మోదీని మూడో సారి ప్రధాని చేయాలని ప్రజల మద్దతు కూడగట్టుకుంటూ విజయ సంకల్ప యాత్ర ప్రారంభించాము. విజయ సంకల్ప యాత్ర కు గ్రామాల్లో పట్టణాల్లో ఘన స్వాగతం పలుకుతున్నారు. ట్రిపుల్ తలక్ రద్దు చేసి ముస్లిం మహిళలకి అన్నగా నిలిచిన వ్యక్తి మన మోదీ. హిందువుల కోసం అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని చేపట్టిన గొప్ప వ్యక్తి మన నరేంద్ర మోదీ.

రాముడే లేదు..రామునికి గుడి ఎందుకు అన్న కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు రాజకీయం కోసం దేవుడి పేరు వాడుకుంటున్నారు. రాముడే లేదని మాట్లాడిన కాంగ్రెస్ కావాలో.. రామునికి గుడి కట్టిన మోదీ కావాలో ప్రజలు ఆలోచించాలి. కర్ణాటక ఎమ్మెల్సీ నసీర్ షా గెలిచిన సందర్భంగా పాకిస్థాన్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. మన దేశంలో ఉంటూ, మన దేశ తిండి తింటూ, మన ప్రజలతో ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ నేతలు పాకిస్థాన్ కి జిందాబాద్ అనడం సిగ్గు చేటు. వెంటనే కాంగ్రెస్ అధిష్టానం వాళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.



దేశం సస్యశ్యామలంగా ఉండాలంటే మోదీ ప్రభుత్వంతోనే సాధ్యం. నేను ఉత్తర ప్రదేశ్ నుండి రాజ్య సభ సభ్యుడుగా ఉన్నాను. అక్కడ బిజెపి సీఎం యోగి అధిత్యనాథ్ గ్యాంగ్ స్టార్స్ మాఫియాను బుల్డోజర్లతో కూల్చేశారు. ఇప్పుడు ఉత్తర ప్రదేశ్ చాలా ప్రశాంతంగా ఉంది.

కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీ లు ఓవైసీ తొత్తులుగా మారి పాత బస్తి నీ డెవలప్ జరగకుండా చేస్తున్నారు. బి అర్ ఎస్ కేసీఆర్ కుటుంబం కోసం పని చేస్తుంది. కాంగ్రెస్ నెహ్రూ కుటుంబం కోసం పని చేస్తుంది.

కానీ బిజెపి పార్టీ మోది సర్కార్ మాత్రం ప్రజల కోసం దేశం కోసం పని చేస్తుంది. పాత బస్తీ బాగుపడాలంటే బిజెపినీ గెలిపించాల్సిందే. ఎక్కడ చూసినా ఫిర్ ఏక్ బార్ మోది సర్కార్ అనే నినాదం వినిపిస్తుంది.. ఈ సారి హైదరాబాద్ పార్లమెంట్‌లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయం.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com